
శ్రీ శంకరాచార్య జయంతి, ఏప్రిల్ 25

ఏప్రిల్ 2023

# గురువాణి

శ్రీవిద్యా జ్ఞాన పీఠం ఆధ్యాత్మిక మాస పత్రిక



## ఈ నెల సంచికలో


**శ్రీవిద్యా సాధన**
చతుష్షష్టి ఉపచార పూజా విధి

**గురువాణి**
పంచ పూజలలో పరమార్థం

**నివారణోపాయములు**
కాలసర్ప దోషం - పరిహారం


**శృతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం!**
**నమామి భగవత్పాదం శంకరం లోక శంకరం!!**



## శ్రీ మహా లక్ష్మి దేవి స్తోత్రము

లక్ష్మీం క్షీరసముద్ర రాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం
దాసీభూతసమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియాం

# గురువాణి

విషయ సూచిక

**గురువాణి ఆధ్యాత్మిక మాస పత్రిక**
సంపుటి -1 సంచిక - 8, ఏప్రిల్ 2023,
50 పేజీలు

**గురువాణి** డిజిటల్ తెలుగు మాస పత్రిక, శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్ వారిచే ముద్రించబడినది.

గురువాణి సమాచార పత్రిక ను అందరికీ షేర్ చేయడం, యూ ట్యూబ్ ఛానల్ మరియు ఫేస్ బుక్ పేజి లలో చేరడం ద్వారా పీఠం యొక్క కార్యక్రమాలలో మీరు భాగస్వాములు కావచ్చును.

Subscribe Newsletter | Follow on Facebook | Subscribe YouTube

©Srividya Learning Centre

**శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్**
(సౌందర్య లహరి యొక్క ఒక విభాగము)


#69, 6th Cross Street, Girinagar Phase I,
Bengaluru, K A 560085, India.

srimeru999@gmail.com

+91 8088256632

www.srimeru.org

| **ఈ సంచికలో** | **పేజీ** |
|---|---|
| **కవర్ పేజీ చిత్రము** కేదార్‌నాథ్‌లోని శ్రీ ఆదిశంకరాచార్యుల విగ్రహం | |
| **ధ్యానం** శ్రీ మహా లక్ష్మి | 02 |
| **గురువాణి** పంచ పూజలలో పరమార్థం | 04 |
| **శ్రీ విద్యా జ్ఞాన పీఠము సమాచారం** | 08 |
| **శ్రీవిద్యా సాధన** చతుష్షష్టి ఉపచార పూజా విధి | 10 |
| **శ్రీవిద్యా మందిరాలు** కాలభైరవ దేవాలయం | 20 |
| **నివారణోపాయములు** | 24 |
| **లఘు శివపూజ** | 26 |
| **శ్రీవిద్య తారగతుల వివరాలు** | 42 |
| **రాబోయే కార్యక్రమాలు** | 43 |
| **సాధకుల అనుభవాలు** | 46 |
| **ప్రశ్నలు – సమాధానములు** | 48 |



# పంచ పూజలలో పరమార్థం

**శ్రీ గురు కరుణామయ** (గురూజీ ప్రవచనాల నుండి)

శ్రీ మాత్రే నమః

మనం అందరం స్తోత్రాలకు ముందు ఋషి, ఛందస్సు, దేవత, బీజం, కీలకం ఇలా ఇవన్నీ స్మరణ చేసుకున్న తర్వాత ధ్యాన శ్లోకం ఉంటుంది. ధ్యాన శ్లోకం తర్వాత, "లమిత్యాది పంచపూజాం కుర్యాత్" అని ఒక చిన్న ఉంది.
సృష్టిలో అన్నిటికన్నా అమ్మకు దగ్గరగా ఉండేవి పంచభూతాలు. ఈ పంచభూతాల ద్వారా, అమ్మ మనకు అనేక గొప్ప విషయాలు తెలియజేస్తూ ఉంటుంది.

"నేను ఎలా ఉండాలి?" అని ప్రశ్నించుకుని, నన్ను నేను తెలుసుకుని, ప్రపంచంలో ఉన్న అమ్మను తెలుసుకుని, "ఇంక తెలుసుకోవలసింది ఏమీ లేదు" అన్న స్థితికి చేరుకోవాలంటే ఏ విధంగా జీవించాలో, ఈ పంచభూతాలు మనకు తెలియజేస్తాయి. ఈ పంచ భూత తత్వం కలిగి ఉన్న పంచ ఉపచార పూజలు అమ్మకు సమర్పించుకుంటాము.

## మొదటి ఉపచారము - గంధం

"లం పృథ్వీ తత్వాయై గంధం కల్పయామ్యై నమః"

ఈ ఉపచారం పృథ్వీ తత్త్వం తో ముడిపడి ఉన్నది. నేను సమర్పిస్తున్న ఈ గంధము నాకు పృథ్వీ తత్వాన్ని గుర్తు చేస్తుంది. పృథ్వి అనగానే మనకి భూదేవి గోచరించాలి. భూదేవికి ఉన్నంత ఓర్పు మనకి ఉండాలి అని చెప్పేదే గంధం.

గంధం మన సంబంధ బాంధవ్యాలని మెరుగు పరుస్తూ ఉంటుంది. మనం మంచి గంధాన్ని ఆ భగవంతునికి అర్పిస్తే, మంచి సంబంధ బాంధవ్యాలు ఏర్పడతాయి. ఎటువంటి వ్యక్తితోనైనా సరే, ఎటువంటి పరిస్థితిలోనైనా సరే, ఎటువంటి ప్రదేశాలలో ఉన్నా సరే, నాకు, భూదేవికి ఉన్నంత సహనశక్తి ఉండాలి అని గంధం గుర్తు చేస్తుంది. అప్పుడు ప్రతి ఒక్క సంబంధం మనకు ఆనందమయంగా ఉంటుంది, "**లం పృథ్వీ తత్వాత్మికాయై**," లం అంటే మూలాధార బీజాక్షరం.

మూలాధారంలో ఉండే లక్షణాలు - అనుమానం, భయం.

వాటిని జయించి ప్రతి ఒక్క స్వరూపం అమ్మ స్వరూపమే అనుకునే స్థితికి తీసుకువెళ్లటానికి ఈ ఉపచారం ఉపయోగపడాలి. అమ్మకు గంధం వ్రాసేటప్పుడు లేదా మీకు మీరు గంధం వ్రాసుకునేటప్పుడు, పృథ్వీ తత్వాన్ని గుర్తు చేస్తుంది కాబట్టి, "భూదేవి అంత ఓర్మి నేను కలిగి ఉండాలి" - అని అనుకోవాలి.

## రెండవ ఉపచారము - పుష్పం

"హం ఆకాశ తత్వాత్మికాయై ఇంద్రియ నిగ్రహం పుష్పం కల్పయామి నమః"

మొగ్గలు పూజ చేయకూడదు అంటారు. ఒక పుష్పాన్ని పట్టుకున్నప్పుడు అది వికసిస్తుంది. వికసించి ఉంటుంది. పువ్వు ఎలాగైతే వికసించి ఉందో, నా యొక్క అంతఃకరణ కూడా అలాగే వికసించి ఉండాలి. (Narrow minded) సంకుచిత భావం ఉండకూడదు. "నాకు ఇది నచ్చింది, నీకు అది నచ్చలేదు. నేను నిన్ను గౌరవిస్తాను. నువ్వు నన్ను గౌరవించాలి" ఇలాంటి ఆలోచన ఉండకూడదు. ఇది ముఖ్యం. "నేను నిన్ను గౌరవిస్తాను. నువ్వు నన్ను గౌరవించినా, గౌరవించకపోయినా, ఎదురు చూడను" ఇటువంటి వికసితమైన, అంతఃకరణాన్ని మనకి గుర్తు చేసేదే పుష్పం.

మన ఇంద్రియాలను గుర్రాలతో పోలుస్తారు. ఎందుకంటే, అవి క్రియకు ప్రతిక్రియను వెంటనే ప్రదర్శిస్తాయి. ఎవరైనా ఏదైనా అన్నప్పుడు, బుద్ధి ఇంద్రియాలని తట్టి లేపుతుంది. ఇంక ఆలోచన ఉండదు, విచక్షణ ఉండదు. ఇంద్రియ నిగ్రహం లేని కారణంగా, దానికి ఏదో రకంగా మనం తిరుగుబాటు చేస్తూ ఉంటాం. బదులు చెబుతూ ఉంటాం. అందువలన, ఈ అంతఃకరణ వికసితం అవ్వాలంటే, ఇంద్రియాలను నిగ్రహంలో ఉంచుకోవాలి. అప్పుడు, ఆకాశానికి ఉన్నంత విలువ ఏర్పడి, వ్యాప్తి తత్త్వం లభించి, అంతఃకరణం అనంతం అవుతుంది. ఇంతకు పూర్వం ఉన్న "నా ఇల్లు, నా సంసారం, నా కుటుంబం, నా ధనం, నా మతం, నా దేవుడు, నా ఆచారం..." తొలగిపోయి, అనంతంగా విస్తరించేందుకు సూచనలను ఇచ్చే ఉపచారము ఈ పుష్పము.

"ఒరేయ్ అబ్బాయ్! ఈ బంధాల ఇనుప చట్రం నుంచి బయటకి రారా! నేను నీకు ఆకాశ తత్వాన్ని గుర్తు చేస్తున్నాను. ఎలాగైతే ఆకాశం అనంతంగా విస్తరించి ఉందో, నీ అంతఃకరణ కూడా అలాగే అనంతంగా విస్తరించాలి సుమా!" అని మనకి చెప్పేదే పుష్పం.

## మూడవ ఉపచారము - ధూపం

"యం వాయు తత్వాత్మికాయై అరిషడ్ వర్గ విసర్జనం ధూపం కల్పయామి నమః"

ధూపం అనగానే మామూలు రోజుల్లో ఒక రకం అగరు వత్తి, పండగలైతే మరొక రకం అగరు వత్తి, అని విశేషణాల గురించి ఆలోచిస్తూ ఉంటారు.తక్కువ వెలిగించకూడదు అని కట్ట కట్ట వెలిగించేసి ఇలా ఇలా చూపించేసి ధూపం, అయిపోయింది అనుకుంటున్నాం.

ఇలా చేయడం తప్పు అని చెప్పటం లేదు. కానీ, "యం వాయు తత్వాత్మికాయై అరిషడ్ వర్గ విసర్జనం ధూపం కల్పయామి నమః" అని చెప్పటంలో ఆంతర్యం వేరు. యం అన్నది సంహరణ. నేను దేనిని సంహరించాలి? కామ క్రోధ మోహ మద మాత్సర్యాలను సంహరించాలి. సంహరించ లేకపోయినా, వాటిని అదుపులో పెట్టుకోవాలి. అగరు వత్తి వెలిగించేటప్పుడు, ఈ రకమైన భావన ఉండాలి. భావన లేనప్పుడు, కట్ట కట్ట వెలిగించినా మనకి ఏమి ఉపయోగం ఉండదు.

"దహ్యతే ఇతి దేహః చీర్యతే ఇతి శరీరః" అని చెప్పబడింది. కనుక నేను ఇప్పుడే మేలుకోవాలి.

"నాలో ఉన్నది ఏమిటి? నాకు ఈ ఆధ్యాత్మికంలో వెళ్లనీయకుండా అడ్డు పడేది ఏది?" అని చుస్తే, కామ, క్రోధ, మోహ, మద, మాత్సర్యాలు, అడ్డుకుంటున్నాయని మనకు అర్థం అవుతుంది.

అగరువత్తి రంగులు, నలుపు, నీలం...ఇలా ఎన్ని ఉన్నప్పటికీ, తెలుపు కానిది ఏదైనా వికారమే. అందువల్ల, ఈ అగరు వత్తి యొక్క రంగు నాలో ఉన్న వికారాలను గుర్తు చేస్తుంది. "అమ్మా! ఈ అగరు వత్తి ద్వారా నేను చెయ్యవలసిన పని నాకు గుర్తు చేసావు తల్లీ! ధన్యోస్మి!" అని చెప్పుకుంటూ ధూపం సమర్పించాలి. ఆ కామ, క్రోధ, మోహ, మద మాత్సర్యాలని, ఎవరూ పూర్తిగా వదులుకోలేరు. అదుపులో ఉంచుకోవాలి.

## నాలుగవ ఉపచారం - దీపం

"రం తేజస్ తత్వాత్మికాయై చిత్కళా దీపం కల్పయామి నమః"

దీపం అమ్మవారికి చూపించాలి. కానీ అమ్మవారే దీపం అయినప్పుడు, ఆవిడకు మనం దీపం చూపించడం ఏమిటి? ఎప్పుడైనా మనకి ఆ సందేహం రావాలి కదా? అంటే, "చిత్కళా దీపం కల్పయామి నమః" రం అంటే అగ్ని బీజం. నాలో ఈ జ్ఞానం ఎప్పుడూ వెలుగుతూ ఉండాలి.

జ్ఞానాగ్ని వెలుగులో, నాలో ఉన్న ఆ చిత్కళని, దేహం అంతా వ్యాపించి, దేహంలో ఉన్న ప్రాణశక్తి ద్వారా, అమ్మ యొక్క స్వరూపాన్ని, రూపమే లేని అమ్మ స్వరూపాన్ని, చైతన్యవంతమైన ఆ స్వరూపాన్ని లోపల నేను గ్రహించగలిగినప్పుడు, బయట కూడా గ్రహించగలుగుతాను. అది గుర్తు చేయడం కోసమే, "చిత్కళా దీపం కల్పయామి నమః"

దీపం చూపించినప్పుడు, నేను ఆ దీపాన్నే చూస్తూ ఉండాలి. దీపం ద్వారా, నేను కళ్ళు మూసుకున్నా కళ్ళు తెరిచినా అమ్మ తప్పితే వేరే ధ్యాస ఉండకూడదు.

అలా ఎప్పుడు జరుగుతుంది?
నాలో ఉన్న చిత్కళని దర్శించినప్పుడు.
అది ఎప్పుడు లభ్యం అవుతుంది?
ఆజ్ఞ చక్రంలో ఉన్న వెలుగు, జ్వాల ఎప్పుడూ ఆరకుండా వెలిగినప్పుడు జరుగుతుంది.

అందుకే బ్రాహ్మణుడు నిత్యాగ్నిహోత్రుడు అన్నారు. అంటే రోజు హోమం చేయాలి అని అర్థమా? చెయ్యాలి. కానీ ఆ భౌతికమైన హోమం కన్నా, ఆజ్ఞా చక్రంలో జరిగే ఈ హోమం ముఖ్యం. ఈ వెలుగు ముఖ్యం. ఆ వెలుగుని గుర్తు చేసేది దీపం.

## అయిదవ ఉపచారము - నైవేద్యం

"వం అమృత తత్వాత్మికాయై శివశక్తి సామరస్యం నైవేద్యం కల్పయామి నమః"

చాలామందికి ఒక అనుమానం ఉన్నది. "శ్రీ చక్రం ఉంటే చాలా నైవేద్యాలు చేయాలండి, తొమ్మిది నైవేద్యాలు చేయాలి, మహా నైవేద్యం చేయాలి" అని చెబుతూ ఉంటారు.

అసలు మహానైవేద్యం అంటే, "భార్యాభర్తలు మనస్పర్థలు లేకుండా, తిట్టుకోకుండా, కొట్టుకోకుండా, ఎంత సఖ్యంగా ఉంటారో, ఆ అన్యోన్యతే మహానైవేద్యం" అని పరశురామ కల్ప సూత్రంలో చెప్పబడినది.

ఇంట్లోనుండి బయటకి వచ్చినప్పుడు కూడా, నువ్వు ప్రపంచంతో కొట్టుకోకుండా, బేధాభిప్రాయాలు లేకుండా, ఎంత సామరస్యంగా, ప్రపంచంలో అమ్మను చూస్తూ ఉంటావో, అదియే మహానైవేద్యం.

ఇంట్లో పెట్టేది నైవేద్యం. బయట పెట్టేది మహానైవేద్యం.

మహత్తుతో నేను సంపర్కం పెట్టుకున్నాను కాబట్టి మహానైవేద్యం అయింది.

తొమ్మిది పదార్థాలు నైవేద్యంగా పెట్టినప్పటికీ, వాటిని ప్రపంచంతో పంచుకోవాలి. అనగా ఇతరులకు పంచిపెట్టాలి. పంచి పెట్టేటప్పుడు మళ్ళీ కుల మత బేధాలు చూడకూడదు. Road మీద వెళ్ళే ముష్టివాడైనా సరే, అమ్మ ప్రసాదం తినే అర్హత ఉంది కదా! అది గ్రహించి, ఆ నివేదన ఇక్కడ చేసి, పది మందితో పంచుకోవడం ఉత్తమ మార్గము.

నేను ఒక జీవిగా ఉన్నప్పుడు, మిగతా జీవులందరూ కూడా ఆ బ్రహ్మ పదార్థమే కదా! జీవుడు అంటే మనిషి ఒక్కడే కాదు, క్రిమి కీటకాలు, పక్షులు, జంతువులు అవన్నీ కూడా అమ్మ సంతానమే. వాళ్లతో నేను ఆనందంగా ఉంటే, ఈ కుటుంబంతో సఖ్యంగా ఉంటే, కుటుంబానికి పెద్ద ఐన ఆ తల్లికి ఆనందమే కదా! ఆ ఆనందాన్ని ఇవ్వడమే మహా నైవేద్యం.

## నీరాజనం

"సం కాలాత్మనే తత్వాత్మికాయై ఆనంద కర్పూర నీరాజనం కల్పయామి నమః"

సకారం ఎప్పుడూ జ్ఞానానికి సంకేతం. "ఆనంద కర్పూరం" అన్నారు. "ఇలా మండిపోవటం వలన నాకేమిటి లాభం?" అని ఎప్పుడూ కర్పూరం ఆలోచించలేదు. ఆనందంగా దహించుకుపోతూ, అమ్మవారి సేవకు ఉపయోగపడుతోంది. అలాగే, ఈ పాంచ భౌతిక శరీరం కూడా, భగవంతునిచే సృష్టించబడిన సమాజ సేవలో ఆనందంగా అర్పితం అవ్వాలని గుర్తు చేసేదే ఆనంద కర్పూర నీరాజనం. ఆ జ్ఞానమే సం అన్న అక్షరం.

పంచ పుజలు చేసినా, పంచ పుజాల వెనకాల ఉన్న తత్త్వం అర్థం అయినప్పుడు, ఆ పూజ యొక్క ఫలితం ఎక్కువగా ఉంటుంది.

బయట చేసే పంచోపచారాలు, మనకి పంచ ఇంద్రియాల మీద నిగ్రహాన్ని కలిగించి, పంచభూతాల ద్వారా, ఆ పంచ ప్రేతాసనాసీన అయిన అమ్మని ఈ పంచ బ్రహ్మ స్వరూపిణిగా మనం చూస్తాం. అవి లేనప్పుడు ఈ శరీరం ప్రేతమే కదా! భగవంతుని స్మరించని వారిని నడిచే శవాలతో పోలుస్తారు. భగవంతుని తలుచుకున్నప్పుడు,వారే నడిచే దేవుళ్లు అవుతారు.

అమ్మ ఎక్కడ ఉంటుందో అక్కడకు బ్రహ్మలు వస్తారు. అందుకనే, ఈ తత్వాన్ని ఆకళింపు చేసుకున్నప్పుడు ఆ పంచబ్రహ్మలు ఈ శరీరంలోనే గోచరిస్తాయి.



# కాంచీపురంలో నిర్మించబడే శ్రీ విద్యా జ్ఞాన పీఠమునకు తోడ్పడండి!

**శ్రీ మాత్రే నమః**

అన్ని విద్యలలో కెల్లా గొప్పది శ్రీవిద్య అని చెప్పబడుతుంది. ఎందుకంటే, దీనిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకునే పద్ధతులు, అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇటువంటి శ్రీవిద్యను అందరికీ నేర్పేవారు కరువైపోవడమే కాదు, ఆ విద్యను శాస్త్రబద్ధమైన రీతిలో ఉపాసన చేయడానికి అనువైన ప్రదేశాలు కూడా తగ్గిపోయాయి. ఏ ఉపాసన అయినా ఏదైనా క్షేత్రంలో చేస్తే ఫలితం ఎక్కువగా ఉంటుందని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.

ఈ లోటును తీర్చడానికా అన్నట్లు సుప్రసిద్ధ శక్తి పీఠములలో ఒకటైన కాంచీపురంలో 9 ఎకరాల విస్తీర్ణంలో ప్రసిద్ధ శ్రీ విద్యా ఉపాసకులైన శ్రీ గురు కరుణామయ గారిచే ఒక శ్రీ విద్యా జ్ఞాన పీఠము నిర్మించబడుతున్నది.

ఇందులో, శ్రీ విద్య ప్రధాన దేవత అయిన రాజరాజేశ్వరి, సదాశివునిమీద ఆశీనురాలై, 9 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో భక్తులను అనుగ్రహిస్తుంది. అమ్మవారికి ఇరువైపులా 5 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో రాజశ్యామల, వారాహీ దేవతలు భక్తులలో ఆకర్షణ శక్తిని పెంచి, వారిని వ్యతిరేక శక్తులనుండి (నెగెటివ్ ఎనర్జీ) కాపాడుతూ ఉంటారు.

అంతే కాదు. సంప్రదాయ రీతులలో విశాలంగా నిర్మించబడే యాగశాలలో అన్ని రకాల హోమ గుండములు, నిర్మాణం చేయబడతాయి. వీటితోబాటు, ఒక పెద్ద గోశాల, రెండు పుష్కరిణులు, వాటి చుట్టూ ఉపాసకులు కూర్చుని ధ్యానం చేసుకోవడానికి వసతులు, చిత్రాలలో చూపించిన విధంగా నిర్మించబడతాయి.

నక్షత్రవనం, ఔషధ వనాలతో పాటు, శాస్త్రములలో చెప్పబడిన శ్రీ విద్యా సాధనకు సంబంధించిన అన్ని పుష్ప,ఫల, పత్ర వృక్షములు 3 ఎకరాల స్థలంలో పెంచబడతాయి. ఈ వనంలో నడిస్తే, అనేక ఆరోగ్య సమస్యలు తీరడమే కాకుండా, గ్రహ సంబంధమైన సమస్యలు కూడా పరిష్కరించబడతాయి అని నమ్మకము.

వీటన్నింటితో బాటు, ఆసక్తి గల సాధకులు శాశ్వతంగా ఉండి ఉపాసన చేసుకోవడానికి, లేదా సంవత్సరంలో కొంత కాలం ఉండడానికి వీలుగా ప్రత్యేక వసతి గృహాలు నిర్మించబడతాయి.

కావున, భక్తులెల్లరూ ఈ బృహత్సంకల్పానికి దోహదపడుతూ, శ్రీవిద్యా ఉపాసకులకు మాత్రమే కాకుండా, పామర జనానికి కూడా ఉపయోగ పడే ఈ అద్భుత పీఠ నిర్మాణానికి ఇతోధికంగా విరాళాలు అందించి సహాయ పడవలసిందిగా వినమ్రంగా అర్థిస్తున్నాము.



దాతలు దిగువ ఇవ్వ బడిన QR code ను scan చేసి, విరాళాలు శ్రీ విద్యా లెర్నింగ్ సెంటర్ యొక్క యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నందు జమచేయవచ్చును. మరిన్ని వివరములకు 8088256632, 9951998444, 8861858899 లలో ఏదైనా ఒక ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరు.

డొనేషన్ ఇచ్చేడివారు వారివారి చిరునామా ఇచ్చినచో అమ్మవారి ప్రసాదము పంపించగలము



గురువాణి
శ్రీవిద్యా సాధన



# చతుష్షష్టి ఉపచార పూజా విధి

గురువాణి 10
ఏప్రిల్ 2023

శ్రీవిద్యా సాధన

## 1 గురుధ్యానము

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.

గురుర్బ్రహ్మా, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా, తస్మైఓం శ్రీ గురవే నమః.

## 2 గణపతి ధ్యానము

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.

## 3 ఆచమనము

ఒక ఉద్ధరిణితో ( అమ్మవారి స్టీలుది కాకుండా) కుడి కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

ఐం ఆత్మ తత్వాయ స్వాహా
క్లీం విద్యా తత్వాయ స్వాహా
సౌః శివ తత్వాయ స్వాహా

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.( అమ్మవారి ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా

## 4 ప్రాణాయామము

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( అమ్మవారి ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.

కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.
ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి.

చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి( అమ్మవారి ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

## 5 సంకల్పము

కుడి కుడి చేతిలో పసుపు కలిపిన అక్షతలు తీసుకుని, గుప్పిట మూసి, ఎడమ అరచేయి మీద, కుడి గుప్పిటను ఉంచి, రెండింటినీ కలిపి కుడి తొడ మీద ఉంచుకొని, ఈ క్రింది సంకల్ప పాఠాన్ని చెప్పాలి.

మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, శ్రీ లలితా పరమేశ్వరీ దేవతాముద్దిశ్య, శ్రీ లలితా పరమేశ్వరీ దేవతా ప్రీత్యర్థం శ్రీ లలితా పరమేశ్వరీ దేవతా చతుష్షష్ట్యుపచార పూజాం కరిష్యే.

పై మంత్రం చెప్పిన పిదప అక్షతలను నీటితో పాటు ఒక పళ్లెంలో విడిచి పెట్టాలి.

## 1 దేవీ స్వరూప ధ్యానము

త్రిఖండా ముద్రతో( అమ్మవారి ఈ ముద్ర తెలియనప్పుడు, కేవలము నమస్కార ముద్రతో చేయవలెను) తెలుపు, ఎరుపు, పసుపు వర్ణములు గల పూవులను తీసుకుని, తన హృదయము వద్ద ఉంచుకుని,

హృచ్చక్రస్థాం
అంతః సుషుమ్నాం పద్మాటవీ భేదన కుశలాం
మోహాంధకార పరిపంధిని సంవిదగ్నిం
శివ దీప జ్యోతి రూపిణీం
ఆది పరా సంవిదం చిద్రూపిణీం శ్రీ లలితాయై నమః ధ్యాయామి
అని ధ్యానిస్తూ,

గాలిని పూర్తిగా పీల్చుకుని,అమ్మవారిని ముఖమును, వక్ష స్థలము, కటి ప్రదేశములను ధ్యానించి,
గాలిని పూర్తిగా బంధించి,

ఐం హ్రీం శ్రీం హ్రీం శ్రీం సౌః లలితాయై అమృత చైతన్య మూర్తిం కల్పయామి నమః అని లలితా మూర్తిని హృదయములో ధ్యానించి,

గాలిని బయటకు వదులుతూ,

ఆనంద భైరవీ భైరవులను ( అమ్మవారి శివునితో కలసి ఆనందముగా సంయోగము చెందుతున్న దేవిని) ధ్యానిస్తూ,
ఐం హ్రీం శ్రీం  హ్సైం ( అమ్మవారి హసైం) హ్స్క్లీం ( అమ్మవారి హస్ర క్లీం) హ్సౌః ( అమ్మవారి హస్రస్సౌః) నమః అని మనసులో అనుకుంటూ,

బహిర్ కుంభకములో గాలిని పీల్చడం గానీ, వదలడం గానీ చేయకుండా,

ఐం హ్రీం శ్రీం మహా పద్మా వనాంతస్థే కారణానంద విగ్రహే సర్వ భూత హితే మాతః ఏహ్యేహి పరమేశ్వరీ శ్రీ లలితా పర చైతన్యం ఆవాహయామి

అని చెప్పి గాలిని పుష్పముల లోనికి వదలి, ఆ పూలను శ్రీ చక్రముపై వదలవలెను.

# గురువాణి

శ్రీవిద్యా సాధన

## 2 దేవీ ఆవాహనము

కుడి చేతిలో పుష్పాక్షతలు తీసుకుని,

"బిందు చక్రే శ్రీమత్ కామేశ్వరాంకే
శ్రీ లలితా పర చైతన్యం ఆవాహయామి
దేవీ పూజార్థం శ్రీ చక్ర గత
సర్వావరణ దేవతాన్ ఆవాహయామి
చతురాయతన దేవతాన్ ఆవాహయామి
ఇంద్రాది లోక పాలకాన్ ఆవాహయామి
దివ్య సిద్ధ మానవౌఘ గురూన్ ఆవాహయామి
సమస్త దేశ కాల ప్రాణి గత చైతన్యాన్ ఆవాహయామి
యక్షిణీ కిన్నెర సిద్ధ సాధ్య గంధర్వ అప్సరాది
సత్వ గుణ ప్రధానాన్ ఆవాహయామి
మహా చతుష్షష్టి కోటి యోగినీ యోగి గణ సేవితాన్ ఆవాహయామి
శృంగార కామ లీల సంగీత నాట్య వీర గోష్టి ప్రదర్శకాన్ ఆవాహయామి"

అని చెప్పి, క్రింది ప్రాణ ప్రతిష్ఠ మంత్రమును కూడా జపించవలెను.

## 3 ప్రాణ ప్రతిష్ఠ

"ఓం ఐం హ్రీం శ్రీం
ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం
ఓం హంసః సోహం సోహం హంసః
శివః, శ్రీ చక్రస్య, మమ గురు దేవస్య, శ్రీ లలితాయా
మమ ప్రాణాః ఇహ ప్రాణాః
మమ జీవ ఇహ స్థితః, మమ సర్వేంద్రియాణి
వాఙ్మనః చక్షుః శ్రోత్ర జిహ్వా ఘ్రాణ వాక్ పాణి పాద పయూపస్థ లింగాణి, ఇహై వాగచ్ఛ, అస్మిన్ శ్రీ చక్రే సుఖం చిరం తిష్ఠంతు స్వాహా

ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణ మిహనో దేహి భోగం జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరంతం మనుమతే మృళయానమః స్వస్థి అమృతం వై ప్రాణాః
అమృతం ఆపః ప్రాణానేవ యథాస్థానముపహ్వయతే
ప్రాణ ప్రతిష్ఠాపన ముహూర్తో సుముహూర్తో అస్తు
ఆవాహితోభవ, స్థాపితో భవ, సుప్రసన్నో భవ, వరదో భవ, అవకుంఠితో భవ, స్థిరాసనం కురు కురు, ప్రసీద ప్రసీద"

ఇప్పుడు పుష్పాక్షతలను శ్రీ చక్రముపై వదలవలెను.

1 ఐం హ్రీం శ్రీం లలితాయై పాద్యం కల్పయామి నమః ( అమ్మవారి అమ్మవారి పాదములు కడుగవలెను)

2 ఐం హ్రీం శ్రీం లలితాయై  అర్ఘ్యం కల్పయామి నమః ( అమ్మవారి అమ్మవారి చేతులు తుడువవలెను)

3 ఐం హ్రీం శ్రీం లలితాయై ఆభరణారోపణం కల్పయామి నమః (అమ్మవారి ఆభరణములు దేవిపైనుండి నెమ్మదిగా తీయవలెను)

4 ఐం హ్రీం శ్రీం లలితాయై సుగంధ తైలాభ్యంగనం కల్పయామి నమః (అమ్మవారికి చందనాది సుగంధ తైలం దేవి శిరస్సు మీద రాసినట్లుగా భావిస్తూ అక్షతలు సమర్పించవలెను).

# గురువాణి

శ్రీవిద్యా సాధన

5 ఐం హ్రీం శ్రీం లలితాయై మజ్జన శాలా ప్రవేశనం కల్పయామి నమః (అమ్మవారి దేవిని స్నానపు గదికి తీసుకొని వెళుతున్నట్లుగా భావిస్తూ, అక్షతలు సమర్పించవలెను)
6 ఐం హ్రీం శ్రీం లలితాయై మజ్జన మంటప మణి పీఠోపవేశనం కల్పయామి నమః (అమ్మవారి స్నానపు గదిలో మణులు పొదిగిన ఆసనం పై కూర్చుండబెడుతున్నట్లు భావిస్తూ అక్షతలు సమర్పించవలెను)
7 ఐం హ్రీం శ్రీం లలితాయై దివ్య స్నానీయోద్వర్తనం కల్పయామి నమః (జాజికాయ, జాపత్రి, పచ్చ కర్పూరము, కుంకుమ పువ్వు, ఏలకుల పొడి కలిపిన సుగంధ జలమును అమ్మవారి మీద చల్లవలెను)
8 ఐం హ్రీం శ్రీం లలితాయై ఉష్ణోదక స్నానం కల్పయామి నమః (ఓం నమశ్శివాయ అని చెబుతూ, శుద్ధ జలమును అమ్మవారి మీద చల్లుతూ, శివనామం వినగానే, అమ్మవారి శరీరం తన్మయత్వంతో వేడెక్కి, ఆ చల్లని నీరు ఉష్ణోదకమైనట్లు భావిస్తూ ఒక చుక్క నీటిని అమ్మవారి మీద చల్లవలెను)

ఇక్కడ దిగువ ఇచ్చిన పంచామృత మంత్రములతో దేవికి పంచామృత అభిషేకం చేయవలెను.( ఇక్కడ వీలును బట్టి పంచ సూక్తములు చదువుతూ అభిషేకము చేయవచ్చును.)

## పంచామృత మంత్రములు

### నీరు

ఓం ఆపోహిష్ఠా మయోభువస్తాన ఊర్జే దధాతన
మహేరణాయ చక్షసే యోవశ్శివ తమోరసః తస్య భాజయతే హనః
ఉశతీరివ మాతరః తస్మా అరంగ మామవో
యస్యక్షయాయ జిన్వథ ఆపోజన యథాచనః
శుద్ధోదక స్నానం స్నాపయామి
అని పఠిస్తూ నీటితో అభిషేకం చేయాలి.

### పాలు

ఓం ఆప్యాయ స్వసమేతుతే విశ్వతః సోమ వృష్ణియం భవా వాజస్య సంగధే, క్షీరేణ స్నాపయామి
అని పాలతో అభిషేకం చేయాలి.

### పెరుగు

ఓం దధిక్రావణ్ణో అకారిషం జిష్ణో రస్వస్య వాజినః
సురభినో ముఖాకరత్ ప్రణ ఆయూగ్ం షి తారిషత్ దధ్నా స్నాపయామి
అని పెరుగుతో అభిషేకం చేయాలి.

### నెయ్యి

ఓం శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవః సవితా
త్పునా త్వ చ్ఛిద్రేణ పవిత్రేణ వసో, సూర్యస్య రశ్మిభిః
ఆజ్యేన స్నాపయామి
అని నేతితో అభిషేకం చేయాలి.

### తేనె

ఓం మధువాతా ఋతాయతే మధుక్షరంతి సింధవః
మాధ్వీర్ణ సంత్వోషధీః
మధు నక్తముతో షసి మధుమత్పార్థి వగం రజః
మధుద్యౌరస్తునః పితా

మధుమాన్నో వనస్పతిర్ మధుమాగ్ం అస్తు సూర్యః
మాధ్వీర్గావో భవంతునః
మధు మధు మధు మధునా స్నాపయామి
అని తేనెతో అభిషేకం చేయాలి.

**పంచదార కలిపిన నీరు**

ఓం స్వాదుపవస్వ దివ్యాయ జన్మనే
స్వాదురింద్రాయ సుహవేతు నామ్నే
స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే
బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః
శర్కరోదక స్నానం స్నాపయామి.
అని చక్కెర నీటితో అభిషేకం చేయాలి.

**ఫల రసములు**

ఓం యాః ఫలినీ ర్యా అఫలా అపుష్పా యాశ్చ పుష్పిణీః
బృహస్పతి ప్రసూతా స్తానో ముంచస్త్వగ్ం హసః
ఫలోదకేన స్నాపయామి
అని ఫల రసాలతో అభిషేకం చేయాలి.

**శుద్ధోదకము**

ఓం ఆపోహిష్టా మయోభువస్తాన ఊర్జే దధాతన
మహేరణాయ చక్షసే యోవశ్శివ తమోరసః తస్య భాజయతే హనః
ఉశతీరివ మాతరః తస్మా అరంగ మామవో
యస్యక్షయాయ జిన్వథ ఆపోజన యథాచనః
శుద్ధోదక స్నానం స్నాపయామి
అని పరిస్తూ మరొక మారు నీరు చల్లవలెను.

ఓం అమృతాభిషేకోస్తు, కనకాభిషేకోస్తు, హిరణ్యాభిషేకోస్తు, సువర్ణాభిషేకోస్తు, సర్వ మంగళాభిషేకోస్తు, మహాభిషేకోస్తు, ఆత్మాభిషేకోస్తు, ఓం శాంతిః శాంతిః శాంతిః

ఐం హ్రీం శ్రీం లలితాయై కనక కలశచ్యుత సకల తీర్థాభిషేకం కల్పయామి నమః
(అమ్మవారి బంగారు లేక వెండి కలశంతో, పుణ్య నదీ జలాలను లేదా శుద్ధోదకాన్ని తీసుకుని దేవికి స్నానం చేయించవలెను)

9 ఐం హ్రీం శ్రీం లలితాయై ధౌత వస్త్ర పరిమార్జనం కల్పయామి నమః ( అమ్మవారి శరీరమును తెల్లని వస్త్రముతో శుభ్రముగా తుడువవలెను)

10 ఐం హ్రీం శ్రీం లలితాయై అరుణ దుకూల పరిధానం కల్పయామి నమః (ఎఱ్ఱని వస్త్రమును అమ్మవారికి కట్టవలెను)

11 ఐం హ్రీం శ్రీం లలితాయై అరుణ కుచోత్తరీయం కల్పయామి నమః (ఎఱ్ఱని రవికను అమ్మవారికి ధరింపజేయవలెను లేదా అమ్మవారి వక్షస్థలం మీద ఉంచవలెను)

శ్రీవిద్యా సాధన

12 ఐం హ్రీం శ్రీం లలితాయై ఆలేప మంటప ప్రవేశనం కల్పయామి నమః (అమ్మవారిని గంధము పూసుకునే గది లోనికి తీసుకువెళుతున్నట్లు భావిస్తూ అక్షతలు సమర్పించవలెను)

13 ఐం హ్రీం శ్రీం లలితాయై ఆలేప మంటప మణి పీఠోపవేశనం కల్పయామి నమః
(అమ్మవారి గంధం పూసుకునే గదిలో మణులు పొదగబడి ఉన్న ఆసనం పై కూర్చోబెడుతున్నట్లు భావిస్తూ అక్షతలు సమర్పించవలెను)

14 ఐం హ్రీం శ్రీం లలితాయై , చందన, అగరు, కుంకుమ, సంకు, మృగమద, కర్పూర, కస్తూరీ, గోరోచనాది దివ్య గంధ సర్వాంగేణ విలేపనం కల్పయామి నమః
(అమ్మవారి సుగంధ పరిమళ ద్రవ్యములు అమ్మవారి శరీరమంతా పూయవలెను)

15 ఐం హ్రీం శ్రీం లలితాయై కేశభరస్య కాలాగరు ధూపం కల్పయామి నమః (అమ్మవారి కేశములకు సాంబ్రాణి ధూపం వేస్తున్నట్లు భావిస్తూ, అమ్మవారి వెనుక వైపు సాంబ్రాణి ధూపం చూపించవలెను)

16 ఐం హ్రీం శ్రీం లలితాయై, మల్లికా, మాలతీ, జాతీ, చంపకా, అశోక, శతపత్ర, పూగ, కుహళీ, పున్నాగ, కల్హార ముఖ్య సర్వ ఋతు కుసుమ మాలాం కల్పయామి నమః (అమ్మవారికి మంచి సువాసనలు గల పువ్వులు కొప్పున పెట్టినట్లు భావిస్తూ అనేక రకముల పుష్పములు సమర్పించవలెను)

17 ఐం హ్రీం శ్రీం లలితాయై భూషణ మంటప ప్రవేశనం కల్పయామి నమః ( అమ్మవారిని ఆభరణములు ధరించే గదిలోనికి తీసుకువెళ్లినట్లు భావిస్తూ అక్షతలు సమర్పించవలెను)

18 ఐం హ్రీం శ్రీం లలితాయై భూషణ మంటప మణి పీఠోపవేశనం కల్పయామి నమః ( అమ్మవారిని ఆభరణములు ధరించే గదిలో మణులు పొదిగిన ఆసనముపై కూర్చుండబెట్టినట్లు భావిస్తూ అక్షతలు సమర్పించవలెను)

ఇక్కడ నుండి అమ్మవారి ఆభరణములు అక్కడక్కడా చెప్పబడ్డాయి. ఆ చెప్పబడిన చోట ఒక్కొక్క ఆభరణమును వాటి వాటి స్థానములో అమ్మవారికి అలంకరిస్తున్నట్లు భావిస్తూ, పుష్పములను ఆయా స్థానములలో ఉంచవలెను.

19 ఐం హ్రీం శ్రీం లలితాయై నవ మణి మకుటం కల్పయామి నమః (అమ్మవారికి కిరీటము ధరింపజేసినట్లు భావిస్తూ అక్షతలు సమర్పించవలెను)

20 ఐం హ్రీం శ్రీం లలితాయై చంద్ర శకలం కల్పయామి నమః (అమ్మవారికి కిరీటము మీద చంద్ర వంకను ధరింపజేసినట్లు భావిస్తూ అక్షతలు సమర్పించవలెను)

21 ఐం హ్రీం శ్రీం లలితాయై సీమంత సింధూరం కల్పయామి నమః (అమ్మవారి పాపిటలో సింధూరం ధరింపజేసినట్లు భావిస్తూ అక్షతలు లేదా పుష్పము సమర్పించవలెను)

22 ఐం హ్రీం శ్రీం లలితాయై తిలక రత్నం కల్పయామి నమః (అమ్మవారికి తిలకమును దిద్దవలెను)

23 ఐం హ్రీం శ్రీం లలితాయై కాలాంజనం కల్పయామి నమః (అమ్మవారి కన్నులకు కాటుక దిద్దవలెను)

24 ఐం హ్రీం శ్రీం లలితాయై పాళీ యుగళం కల్పయామి నమః (అమ్మవారి చెవులకు దుద్దులు దరింపజేయవలెను)

25 ఐం హ్రీం శ్రీం లలితాయై మణికుండల యుగళం కల్పయామి నమః (అమ్మవారి చెవులకు వేలాడే జుంకీలు ధరింపజేయవలెను)

26 ఐం హ్రీం శ్రీం లలితాయై నాసాభరణం కల్పయామి నమః (అమ్మవారికి ముక్కు పుడక ధరింపజేయవలెను)

27 ఐం హ్రీం శ్రీం లలితాయై అధరయావకం కల్పయామి నమః (అమ్మవారి పెదవులకు రంగు లేదా బులాకీ ధరింపజేయవలెను)

28 ఐం హ్రీం శ్రీం లలితాయై ప్రథమ భూషణం కల్పయామి నమః (అమ్మవారికి మంగళ సూత్రం ధరింపజేయవలెను)

29 ఐం హ్రీం శ్రీం లలితాయై కనక చింతాకం కల్పయామి నమః (అమ్మవారికి చింతాక పతకం ధరింప జేయవలెను)

30 ఐం హ్రీం శ్రీం లలితాయై పతకం కల్పయామి నమః (అమ్మవారికి పతకం ధరింపజేయవలెను)

31 ఐం హ్రీం శ్రీం లలితాయై మహా పతకం కల్పయామి నమః (అమ్మవారికి పెద్ద పతకాన్ని ధరింపజేయవలెను)

32 ఐం హ్రీం శ్రీం లలితాయై ముక్తావళిం కల్పయామి నమః ( అమ్మవారికి ముత్యపు దండ ధరింపజేయవలెను)
33 ఐం హ్రీం శ్రీం లలితాయై ఏకావళిం కల్పయామి నమః ( అమ్మవారికి ఒంటిపేట గొలుసు ధరింపజేయవలెను)
34 ఐం హ్రీం శ్రీం లలితాయై ఛన్నవీరం కల్పయామి నమః ( అమ్మవారికి యజ్ఞోపవీతం ధరింపజేయవలెను)
35 ఐం హ్రీం శ్రీం లలితాయై కేయూర యుగళ చతుష్ట్యం కల్పయామి నమః (అమ్మవారి నాలుగు చేతులకు వంకీలు పెట్టవలెను)
36 ఐం హ్రీం శ్రీం లలితాయై వలయావళిం కల్పయామి నమః (అమ్మవారి చేతులకు గాజులు ధరింపజేయవలెను)
37 ఐం హ్రీం శ్రీం లలితాయై ఊర్మికావళిం కల్పయామి నమః (అమ్మవారి అన్ని వేళ్లకు ఉంగరములు ధరింప జేయవలెను)
38 ఐం హ్రీం శ్రీం లలితాయై కాంచీ దామం కల్పయామి నమః (అమ్మవారి నడుము దగ్గర వెండి తాళపు గుత్తి ధరింపజేయవలెను)
39 ఐం హ్రీం శ్రీం లలితాయై కటి సూత్రం కల్పయామి నమః (అమ్మవారి నడుముకు వడ్డాణం పెట్టవలెను)
40 ఐం హ్రీం శ్రీం లలితాయై సౌభాగ్యాభరణం కల్పయామి నమః (అమ్మవారి సిగ్గు బిళ్ల ధరింపజేయవలెను)
41 ఐం హ్రీం శ్రీం లలితాయై పాద కటకం కల్పయామి నమః (అమ్మవారి కాలికి పట్టీలు ధరింపజేయవలెను)
42 ఐం హ్రీం శ్రీం లలితాయై రత్న నూపురం కల్పయామి నమః (అమ్మవారి పట్టీల నుండి మట్టెలకు ఒక సన్నని గొలుసు ధరింపజేయవలెను)
43 ఐం హ్రీం శ్రీం లలితాయై పాదాంగుళీయకం కల్పయామి నమః (అమ్మవారి మట్టెలు ధరింపజేయవలెను)
44 ఐం హ్రీం శ్రీం లలితాయై ఏక కరే పాశం కల్పయామి నమః (అమ్మవారి ఎడమ చేతిలో పాశం ధరింపజేయవలెను)
45 ఐం హ్రీం శ్రీం లలితాయై అన్య కరే అంకుశం కల్పయామి నమః (అమ్మవారి కుడి చేతిలో
అంకుశం ధరింపజేయవలెను)
46 ఐం హ్రీం శ్రీం లలితాయై ఇతర కరే పుండ్రేక్షు చాపం కల్పయామి నమః (అమ్మవారి ఎడమ చేతిలో చెఱకు ధనుస్సు ధరింపజేయవలెను)
47 ఐం హ్రీం శ్రీం లలితాయై అపర కరే పుష్ప బాణాన్ కల్పయామి నమః (అమ్మవారి కుడి చేతిలో అయిదు పుష్ప బాణములు ధరింపజేయవలెను)
48 ఐం హ్రీం శ్రీం లలితాయై శ్రీమన్ మాణిక్య పాదుకే కల్పయామి నమః (అమ్మవారి పాదముల మీద పువ్వులు ఉంచవలెను)
49 ఐం హ్రీం శ్రీం లలితాయై స్వసమాన వేషాభిరావరణ దేవతాభిః సహ మహా చక్రాధిరోహణం కల్పయామి నమః (అమ్మవారు, తనతో సమానముగా శక్తి, వేషధారణ కలిగినటువంటి ఆవరణ శక్తులతో ఆవరణ దేవతలతో కలిసి, శ్రీ చక్రాన్ని అధిరోహించినట్లు భావిస్తూ బిందుస్థానములో పుష్పములను ఉంచవలెను)
50 ఐం హ్రీం శ్రీం లలితాయై కామేశ్వారంక పర్యంక ఉపవేశనం కల్పయామి నమః (అమ్మవారు, కామేశ్వరుని ఊరువుల మీద కూర్చున్నట్లుగా భావిస్తూ అక్షతలు సమర్పించవలెను)
51 ఐం హ్రీం శ్రీం లలితాయై అమృతాసవ చషకం కల్పయామి నమః (అమ్మవారు అమృతమును స్వీకరిస్తున్నట్లు భావిస్తూ,పాలను సమర్పించవలెను)
52 ఐం హ్రీం శ్రీం లలితాయై ఆచమనీయం కల్పయామి నమః (అమ్మవారు శుద్ధోదకమును త్రాగుతున్నట్లు భావిస్తూ శుద్ధ జలమును సమర్పించవలెను)
53 ఐం హ్రీం శ్రీం లలితాయై కర్పూర వీటికాం కల్పయామి నమః (అమ్మవారికి, జాజికాయ,జాపత్రి, కుంకుమ పువ్వు, పచ్చ కర్పూరం, ఏలకుల పొడి, ఖర్జూరము ఇత్యాది మధుర పదార్థములతో కలిసిన తాంబూలము తినిపించవలెను)

శ్రీవిద్యా సాధన

54 ఐం హ్రీం శ్రీం లలితాయై ఆనందోల్లాస విలాస హాసం కల్పయామి నమః (ఎప్పుడూ ఏదో ఒక కోరికతో అసంతృప్తితో ఉన్నటువంటి భక్తుల ముఖములను చూసి చూసి అలసిపోయిన ఆ తల్లికి ఆనందము కలిగించేలా, మనము అపరిమితానందముతో తృప్తిగా నవ్వుతూ, వాటికి ప్రతీకగా తెల్లని మల్లె పూవులు గానీ, జాజి పూవులు గానీ అమ్మవారి మీద చల్లవలెను)

55 ఐం హ్రీం శ్రీం లలితాయై మంగళారార్తికం కల్పయామి నమః (అమ్మవారికి నేతి దీపమును చూపించవలెను) (ఇక్కడ సప్త శ్లోకీ దుర్గ శ్లోకములు చదువ వచ్చును)

56 ఐం హ్రీం శ్రీం లలితాయై ఛత్రం కల్పయామి నమః (అమ్మవారికి గొడుగు పడుతున్నట్లు ఊహిస్తూ ఒక పెద్ద పుష్పమును చూపించవలెను)

57 ఐం హ్రీం శ్రీం లలితాయై చామర యుగళం కల్పయామి నమః (అమ్మవారికి వింజామరలు వీచవలెను. ఇక్కడ రెండు పుష్పములను వింజామరలుగా చూపించవచ్చును)

58 ఐం హ్రీం శ్రీం లలితాయై దర్పణం కల్పయామి నమః (అమ్మవారికి అద్దము చూపించవలెను లేదా అలా చూపించినట్లు భావిస్తూ ఒక పుష్పమును ఉంచవలెను)

59 ఐం హ్రీం శ్రీం లలితాయై తాళ వృంతం కల్పయామి నమః (అమ్మవారికి విసనకఱ్ఱతో వీచవలెను లేదా వీస్తున్నట్లు భావిస్తూ ఒక పుష్పముతో వేగముగా వీచవలెను)

60 ఐం హ్రీం శ్రీం లలితాయై గంధం కల్పయామి నమః (అమ్మవారికి గంధము, సుగంధ ద్రవ్యములు వ్రాయవలెను)

61 ఐం హ్రీం శ్రీం లలితాయై పుష్పం కల్పయామి నమః (అమ్మవారి పాదముల మీద పుష్పములు ఉంచవలెను)

62 ఐం హ్రీం శ్రీం లలితాయై ధూపం కల్పయామి నమః (అమ్మవారికి ధూపం సమర్పించవలెను)

63 ఐం హ్రీం శ్రీం లలితాయై దీపం కల్పయామి నమః (అమ్మవారికి దీపము చూపించవలెను) ( అమ్మవారి ఇక్కడ లక్ష్మీ క్షీర...చదువవచ్చును)

64 ఐం హ్రీం శ్రీం లలితాయై నైవేద్యం కల్పయామి నమః (అమ్మవారి మధురాన్నము తినిపించవలెను)

ఒక పళ్లెములో పళ్లు / పక్వాన్నములు (అమ్మవారి అప్పుడే వండిన పదార్థములు) నైవేద్యముగా ఉంచి, ఆ పళ్లెము చుట్టూ ప్రదక్షిణంగా (అమ్మవారి ఎడమ వైపు నుండి కుడివైపుకు) నీరు చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.

ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం
తరువాత, అమృతమస్తు అని చెబుతూ, నైవేద్యంపైన ఒక చుక్క నీటిని చల్లవలెను.
తరువాత నైవేద్యం చుట్టూ నీటిని చల్లుతూ క్రింది మంత్రమును చెప్పవలెను
అమృతో పస్తరణమసి, సత్యంత వర్తేన పరిషించామి ( అమ్మవారి పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)
అమృతో పస్తరణమసి, ఋతంతాత్వర్తేన పరిషించామి ( అమ్మవారి రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

ఐం హ్రీం శ్రీం లలితాయై నైవేద్యం సమర్పయామి.
అని చెప్పి, తరువాత క్రింది మంత్రములను చదువుతూ, ఆరు సార్లు అమ్మవారికినైవేద్యమును సమర్పించవలెను.

# గురువాణి

శ్రీవిద్యా సాధన

ఓం ప్రాణాయ స్వాహా
ఓం అపానాయ స్వాహా
ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా
ఓం సమానాయ స్వాహా
ఓం బ్రహ్మణే స్వాహా

ఇలా నైవేద్యం సమర్పించిన తరువాత, అమ్మవారికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ, ఒక ఉద్ధరిణితో నీటిని తీసుకుని,

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి అని చెబుతూ, ఉద్ధరిణి లోని నీటిని అమ్మవారికి చూపించి , ఆ జలమును మీరు స్వీకరించవలెను.

- తరువాత, పళ్లెం చుట్టూ అప్రదక్షిణంగా ( అమ్మవారి కుడి వైపు నుండి ఎడమ వైపుకు) నీటిని చల్లుతూ, అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి అని చెప్పవలెను.
- అమ్మవారి చేతులు కడుగుతున్నట్లు భావిస్తూ, హస్తౌ ప్రక్షాళయామి అని చెబుతూ, ఉద్ధరిణితో నీటిని అమ్మవారికిచూపించి, పళ్లెములో విడువవలెను.
- అమ్మవారి కాళ్లు కడుగుతున్నట్లు భావిస్తూ, పాదౌ ప్రక్షాళయామి అని చెబుతూ, ఉద్ధరిణితో నీటిని అమ్మవారికిచూపించి, పళ్లెములో విడువవలెను.
- అమ్మవారికి త్రాగటానికి నీరు ఇస్తున్నట్లుగా భావిస్తూ, ఆచమనీయం సమర్పయామి అని చెబుతూ, ఉద్ధరిణితో నీటిని అమ్మవారికిచూపించి, పళ్లెములో విడువవలెను.

**పూజా సమర్పణం**

కుడి కుడి చేతిలో అక్షతలు తీసుకుని, క్రింది మంత్రాన్ని చదువుతూ, నీళ్లతో పాటు అక్షతలను పళ్లెంలోకి విడిచి పెట్టాలి.

మంత్ర హీనం క్రియా హీనం భక్తి హీనం శ్రద్ధా హీనం పరమేశ్వరీ
యత్పూజితం మయా దేవీ పరిపూర్ణం తదస్తుతే
అనయా మయాకృత ఏతత్ పూజా సర్వం శ్రీ లలితా పరమేశ్వరీ దేవతా అనుగ్రహ సిధ్యర్థం శ్రీ లలితా పరమేశ్వరీ దేవతా అర్పణమస్తు.

**ఓం శాంతిః శాంతిః శాంతిః**



# కాలభైరవ దేవాలయం

ధర్మపురి, తమిళనాడు

# దక్షిణకాశి కాలభైరవ దేవాలయం

దక్షిణకాశి కాలభైరవ దేవాలయం తమిళనాడులోని ధర్మపురి జిల్లాలోని ఆదియంకోట్టైలో ఉన్న పురాతన మరియు ప్రసిద్ధ దేవాలయం, ఇది సుమారు 1200 సంవత్సరాల క్రితం నిర్మించబడింది. దీనిని కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణ ప్రజలు సందర్శిస్తారు. ఇది ఒక ప్రధాన భైరవ దేవాలయం మరియు భారతదేశంలో 2వ పురాతనమైనదిగా పరిగణించబడుతుంది. అష్ట భైరవులు అనే పేరుతో 8 మంది భైరవులస్వరూపాలు ఉన్నాయి .



## స్థల పురాణం:

క్రీ.పూ. 3వ శతాబ్దంలో ఈ ప్రాంతాన్ని తగడూర్ అని పిలిచేవారు. దీనిని అతియమాన్ నెడుమాన్ అనే రాజు పరిపాలించాడు. అతను కడై ఎజు వల్లాల్ (తమిళానికి 7 గొప్ప పోషకులు) అని కూడా పిలుస్తారు). అంతే కాకుండా, గొప్ప సాధువు మరియు తమిళ కవి అయిన అవ్వై పాటికి స్నేహితుడు మరియు మద్దతుదారు అయి ఉన్నారు.

అతను తన దేశంలో దండయాత్రలతో సహా అనేక సమస్యలను ఎదుర్కొన్నాడు. అతను తన రాజ్యంలో శాంతిని నిర్వహించడం మరియు పునరుద్ధరించడం చాలా కష్టం. జ్యోతిష్యులు కాల భైరవుని ఆలయాన్ని నిర్మించమని కోరారు. రాతి శిల్పాలు కాశీలో వైదిక ఆచారాలతో సహా పూర్తయ్యాయి, ఆపై ప్రతిష్టాపన కోసం తగడూర్‌కు తీసుకువచ్చి దక్షిణాభిముఖంగా ప్రతిష్టించారు.కాల భైరవుడు పద్మ పీఠం (కమల పీఠం)పై రురు (కుక్క)తో ఉన్నాడు. ఇది మూడు అడుగుల పొడవు మరియు దక్షిణ ముఖంగా ఉంటుంది.

రాజు యుద్ధభూమికి వెళ్ళిన ప్రతిసారీ తన ఖడ్గాన్ని శ్రీ కాలభైరవుని ముందు ఉంచేవాడు. కాలభైరవుని రక్షణలో అతని రాజ్యానికి ఇతర సమస్యలు మరియు అడ్డంకులు అన్నీ మాయమయ్యాయి. ఆ రాజు తన రాజ్యాన్ని సమర్థ వంతంగా పాలించాడు. ఈ రోజు కూడా, రాజు అధియామాన్ యుద్ధాలలో ఉపయోగించిన కత్తి యొక్క ప్రతిరూపాన్ని ఆలయంలో దర్శనం ఇస్తుంది.



## ఈ దేవాలయం యొక్క ముఖ్య విశేషాలు:

పెద్ద మండపం యొక్క పైకప్పు (గర్భ గృహంలో పెద్ద హాలు) నవగ్రహాలను (9 గ్రహాలు) సూచించే 9 చతురస్రాలుగా విభజించబడింది. మండపం గుండా నేరుగా వెళ్లి దేవుడిని ప్రార్థించడం కంటే గర్భ గృహంలోకి ప్రవేశించేటప్పుడు ఒక్కొక్క నవగ్రహాన్ని సూచించే పైకప్పుల యొక్క ఒక్కో భాగం కింద నడవడం ముఖ్యం.

మీరు వాటి నడుస్తూ వెళుతున్నప్పుడు కూడా మీరు నిశ్శబ్దం పాటించాలి నవగ్రహాలు నిరంతరం "**తథాస్తు**" అని అంటూ ఉంటాయని నమ్మకం.

ఈ భైరవ ఆలయం యొక్క మరొక విశేషం ఏమిటంటే, ఇక్కడ భైరవుని విగ్రహంతోపాటు ఒక కుక్క మరియు నందిని చూడవచ్చు. త్రిశూలం, కపాలం, మరియు దాని తల చుట్టూ జ్వాలల ప్రవాహాన్ని కలిగి ఉన్నప్పటికీ. ఈ విగ్రహం దయాదృష్టిని ప్రసరిస్తూ ఉంటుందని చూసిన వారు చెబుతూ ఉంటారు.



సాధారణంగా శివాలయాల్లో భైరవుడు మిగిలిన వారితో పాటు ఒక దేవతగా కనిపిస్తారు. ఈ ఆలయంలో కాలభైరవుడు మాత్రమే ఉన్నాడు. ఇతర దేవతల విగ్రహాలు ఏమీ లేవు.

ఈ ఆలయ నిర్మాణానికి మద్దతు ఇచ్చిన గొప్ప యోధుని విగ్రహం మాత్రమే ఉంది.

## ఈ ఆలయంలో పూజలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు:

ఈ ఆలయంలో దైవాన్ని ఆరాధించడం ద్వారా,

- గ్రహ దోషాల తొలగిపోతాయి.
- భ్రమల నుండి విముక్తి, లభిస్తుంది.
- ధైర్యం లభిస్తుంది
- తారుమారు అయిన సమయం అనుకూలంగా మారే అవకాశం ఉన్నది.
- వ్యక్తులకు ప్రతికూలత నుండి రక్షణ లభిస్తుంది.
- దుష్ట గ్రహాల యొక్క ప్రతికూల ప్రభావాలను తగ్గిస్తుంది.

ఈ దేవత రాహు గ్రహానికి అధిపతి అయిన కారణంగా, రాహు లగ్నములో జన్మించిన వారికి ఈ దేవుని ఆరాధన లాభాలు కలిగిస్తుంది.

పైన చిత్రంలో చూపిన విధంగా కాలభైరవ దేవత యొక్క పవిత్ర శరీరంలో మొత్తం 27 నక్షత్రాలు మరియు 12 రాశులు ఉన్నాయి. నిర్దిష్ట రాశిచక్ర గుర్తులు ఉన్న వ్యక్తులు వారి దోషాలను క్లియర్ చేయడానికి దేవత యొక్క కొన్ని శరీర భాగాలను ప్రార్థించాలి.

- మేషం - శిరస్సు పై భాగంలో ఉన్న అగ్ని
- వృషభం - ముఖం
- మిథునం - మెడ,
- కర్కాటకం - రొమ్ము,
- కన్య - ఉదర భాగము
- సింహం - నాభి క్రింది భాగం
- తుల - జననాంగాలు,
- వృశ్చికం - తొడ,
- ధనుస్సు - మోకాలు
- మకరం - మోకాలి క్రింద,
- కుంభం - కాలి పిక్కలు
- మీనం - అరికాలు

## ప్రత్యేక పూజలు:

మార్గశిర మాసం, కృష్ణ పక్ష అష్టమి రోజున శివుడు భైరవుడిగా కనిపించాడు. అందుకే , మాసంలో వచ్చే ప్రతి అష్టమి ప్రత్యేకం.



ఇక్కడ, గుడి చుట్టూ 18 ప్రదక్షిణలు చేసి బూడిద గుమ్మడి కాయలో, పొట్లకాయలో, నిమ్మకాయలో మూడు రకాల నూనెలతో దీపాలు వెలిగిస్తారు.భక్తులు దీనిని పన్నెండు ఆదివారాలు లేదా మూడు కృష్ణపక్ష అష్టమి రోజులలో పునరావృతం చేస్తారు.

## తెరచు వేళలు:

ఉదయం : 6-12 గం
సాయంత్రం : 4-8 గం

## చిరునామా & సంప్రదింపు ఫోన్:

దక్షిణ కాశీ కాలభైరవ ఆలయం,
అతియమాన్ కొట్టాయ్,
సేలం బై - పాస్ రోడ్,
ధర్మపురి - 636705,
తమిళనాడు, భారతదేశం.

## ఈ ప్రదేశానికి ఎలా చేరుకోవాలి:

"హోసూరు నుండి, సేలం / కృష్ణగిరి నుండి సేలం / ధర్మపురి నుండి సేలం" నుండి ఆలయానికి రవాణా సౌకర్యాలు ఉన్నాయి.

## కార్యనిర్వాహణ అధికారి:

ఎం. షణ్ముగం.,
ఫోన్: +91 8778165925
కార్యాలయం: +91 4342-244123

## సంప్రదింపు వ్యక్తి:

ఆర్. కిరుపాకరణ్ గురువులు,
శివకామ శిరోమణి
ఫోన్:09443272066





# కాలసర్ప దోషం - పరిహారం

కాలసర్ప దోషం అంటే మన పూర్వీకులలో ఎవరైనా తెలిసి చేసినా, తెలియక చేసినా, ఒక సర్పమును, సర్ప జంటను గాని చంపి, దహనం చేయకుండా పడవేసినపుడు, సర్ప శాపానికి గురి అవుతారు. ఇది వారినే కాకుండా, వారి వంశంలోని వారిని అందరినీ పట్టుకుని పీడిస్తూ ఉంటుంది. ఈ సర్ప శాపం వలన జరిగే అనర్థాలలో మచ్చుకి కొన్ని:

1. సంతానంలో ఒకరికన్నా ఎక్కువమందికి వివాహం కాకపోవడం.
2. ఒకవేళ పెళ్లి అయినా, వారికి మరలా సంతానం కలగకపోవడం.
3. ఇంట్లో ఎవరికైనా, చిత్తచాంచల్యము, మతిభ్రమణ వంటి రోగాలు కలుగడం.
4. వంశంలో ఒకరికన్నా ఎక్కువమంది అపమృత్యువు పాలై చిన్న వయసులో మరణించడం.
5. వంశంలో ఎవరైనా ఇల్లు వదిలి వెళ్లిపోయి, వారి ఆచూకీ ఇంతవరకూ తెలియకపోవడం.

ఇలాగ, పలు సమస్యలు వంశములో ఉన్న ప్రతి కుటుంబాన్ని పట్టుకుని వేధిస్తూ ఉంటాయి. వీటికి పరిహారము అంటూ పూర్తిగా లేకపోయినప్పటికీ, చాలావరకూ నివారించవచ్చు. కొన్ని పరిహారముల గురించిన వివరణ క్రింద ఇవ్వబడుతున్నది.

1. మొదటి నివారణోపాయము

- ప్రతి సోమవారమూ సర్ప సూక్తాన్ని పఠిస్తూ, (అమీవః....) స్పటిక శివలింగానికి పంచామృతాలతో అభిషేకం చేయాలి.
- తరువాత మానసా దేవి స్తోత్రాన్ని పఠిస్తూ ధ్యానం చేయాలి(మానసా దేవి).
- బిల్వ పత్రాలతో చిచ్ఛక్తి అష్టోత్తరాన్ని పఠిస్తూ, అర్చన చేయాలి. ఆవునెయ్యిని నైవేద్యం చేయాలి.
- ఇలాగ 12 సోమవారాలు చేయాలి.

2. రెండవ నివారణోపాయము

- కర్ణాటక లో ఉన్న కుక్కే సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కానీ, ఉత్తర భారతంలో మహారాష్ట్రలో ఉన్న నాసికా త్ర్యంబకేశ్వర ఆలయంలో కానీ, సర్పశాంతిని చేయించాలి.
- ఇందులో భాగంగా మొదటి రోజు సర్ప పూజ చేసి, రెండు సర్పములను పిండితో తయారు చేయించి, అందులో ఒక సర్పం యొక్క ప్రాణాన్ని మంత్రముతో తీసివేసిన సంఘటనను పునరుద్ధరించి, ఆ మరణించిన సర్పము యొక్క ప్రతీకగా ఉన్న చిన్ని సర్పమును అగ్నిలో వేసి, జంటలో రెండవ సర్పమైన ఇంకొక పిండి సర్పాన్ని చెట్లలో వదిలివేస్తారు. ఆ రకంగా సర్పమునకు దహన సంస్కారములు చేసి, ఉత్తమ గతులను ప్రాప్తింపజేసినట్లు అవుతుంది.
- ఆ రోజంతా మైలను (ఎవరైనా చనిపోతే వచ్చే అశౌచం) పాటించాలి.
- గుడికి వెళ్లరాదు.
- ఆలయ ప్రాంగణంలో ఉన్న వసతి గృహం లోనే భోంచేయాలి. బయట భోంచేయరాదు.
- రెండవరోజు, తెల్లవారు ఝామున ఆస్తీక హోమం చేయాలి.
- దానితోబాటు, ఎనిమిది మంది బ్రాహ్మణులను ఆహ్వానించి, వారిమీద, తక్షక, కర్కాటక, జరత్కాల, తిల...మొదలైన ఎనిమిది సర్ప శక్తులను ఆవాహన చేసి, వారికి యథాశక్తి దక్షిణలిప్పించి, వారిచేత ఆశీస్సులు ఇప్పించాలి.
- తరువాత, ఆశ్లేష బలి అన్న పూజలో ఒక పెద్ద సర్పాన్ని నేల మీద గీసి, ఆ సర్పం మీద 30 కి పైగా ప్రదేశాలలో అన్న శాంతిని చేయాలి.
- చివరగా, నాగ ప్రతిమను లఘు ప్రాణ ప్రతిష్ఠ చేసి, షోడశోపచారములు చేయించి, ఒక చోట ప్రతిష్ఠ చేయించాలి.

దీనితో సర్పశాంతి పూజ ముగుస్తుంది.

సాధారణంగా పై పూజ చేయించుకున్నవారికి, పూర్తిగా కాని, ఎంతో కొంత కాని, సమస్య నివారణ అనుభవంలోకి వస్తుంది.





# లఘు శివపూజ

## 1 గురుధ్యానము

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.

గురుర్బ్రహ్మా, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా, తస్మై శ్రీ గురవే నమః.

## 2 గణపతి ధ్యానము

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.

## 3 ఆచమనము

ఒక ఉద్ధరిణితో (స్టీలుది కాకుండా) కుడి కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

ఐం ఆత్మ తత్వాయ స్వాహా
క్లీం విద్యా తత్వాయ స్వాహా
సౌః శివ తత్వాయ స్వాహా

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

## లఘు పూజ

ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా

### 4 ప్రాణాయామము

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.
కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.

ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి.

చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.
ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

### 5 సంకల్పము

కుడి కుడి చేతిలో పసుపు కలిపిన గంధ కుంకుమాక్షతలు తీసుకుని, గుప్పిట మూసి, ఎడమ అరచేయి మీద, కుడి గుప్పిటను ఉంచి, రెండింటినీ కలిపి కుడి తొడ మీద ఉంచుకొని, ఈ క్రింది సంకల్ప పాఠాన్ని చెప్పాలి.

సంకల్పం
అస్య శ్రీ భవానీ శంకర ప్రాణ ప్రతిష్ఠా మహా మంత్రస్యం, బ్రహ్మా ఋషిః, అనుష్టుప్ ఛందః, శ్రీ భవానీ శంకర స్వామి దేవతా, హ్రాం బీజం, హ్రీం శక్తిః హ్రూం కీలకం. మమ.భవానీ శంకర స్వామి అనుగ్రహ ప్రసాద సిద్ధ్యర్థే, జపే వినియోగః

అథ కరన్యాసః

1. ఓం హ్రీం హౌం ఓం శివాయ, సర్వజ్ఞాయ, అంగుష్ఠాభ్యాం నమః
2. ఓం హ్రీం హౌం ఓం శివాయ, సర్వ తృప్తాయ, తర్జనీభ్యాం నమః
3. ఓం హ్రీం హౌం ఓం శివాయ, నిత్యమలుప్త శక్తయే, మధ్యమాభ్యాం నమః
4. ఓం హ్రీం హౌం ఓం శివాయ, సర్వ జ్ఞాన శక్తయే, అనామికాభ్యాం నమః
5. ఓం హ్రీం హౌం ఓం శివాయ, నిత్యానంద శక్తయే, కనిష్టికాభ్యాం నమః
6. ఓం హ్రీం హౌం ఓం శివాయ, అనంత శక్తి శివాయ, కరతల కరపృష్టాభ్యాం నమః

## లఘు పూజ

అథ హృదయాది న్యాసః

1. ఓం హ్రీం హౌం ఓం శివాయ, సర్వజ్ఞాయ, హృదయాయ నమః
2. ఓం హ్రీం హౌం ఓం శివాయ, సర్వ తృప్తాయ, శిరసే స్వాహా
3. ఓం హ్రీం హౌం ఓం శివాయ, నిత్యమలుప్త శక్తయే, శిఖాయైవషట్
4. ఓం హ్రీం హౌం ఓం శివాయ, సర్వ జ్ఞాన శక్తయే, కవచాయహుం
5. ఓం హ్రీం హౌం ఓం శివాయ, నిత్యానంద శక్తయే, నేత్రత్రయాయ వౌషట్
6. ఓం హ్రీం హౌం ఓం శివాయ, అనంత శక్తి శివాయ, అస్త్రాయ ఫట్
7.

ఓం భూః భువః సువః ఇతి దిగ్బంధః

అథ ధ్యానమ్

నమస్కార ముద్రతో క్రింది ధ్యాన శ్లోకములను భక్తితో పఠించాలి.

శ్లో.

1 కర్పూర గౌరం కరుణావతారం సంసార సారం భుజగేంద్రహారం
సదా రమంతం హృదయారవిందే భవం భవానీ సహితం నమామి.
2 వందే మహేశం సురసిద్ధ సేవితం, దేవాంగనాగీత సునృత్యతుష్ట,
పర్యంకగం శైల సుతా సమేతం కల్పద్రుమారణ్య గతం ప్రసన్నమ్.
3 ధ్యాయేన్నిత్యం మహేశం రజత గిరినిభం చారు చంద్రావతంసం రత్నకల్పోజ్వలాంగం పరశు ల వరమృగాభీతి హస్తం ప్రసన్నం.
4 పద్మాసీనం సమంతాత్తుృత మమరగణై ర్వ్యాఘ్రకృత్తిం వసానం
విశ్వాద్యం విశ్వవంద్యం నిఖిల భయహరం పంచవక్త్రం త్రినేత్రమ్
చేతిలో అక్షతలు తీసుకుని ఈ క్రింద ఇచ్చిన ప్రాణ ప్రతిష్ఠ మంత్రమును పఠించి, అక్షతలు శివలింగము పైన వేయాలి.

ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం ళం క్షం సః భవానీ శంకర స్వామినేనమః ఉచ్ఛ్వాస రూపేణ బహిరాగత్యం సుఖం చిరం తిష్ఠంతు స్వాహా

మంత్రం.

అసునీతే పునరస్మాసుచక్షుః పునః ప్రాణమిహనో దేహిభోగం
జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరంత మనుమతే మృడయాన స్వస్తి
స్వామిన్ సర్వ జగన్నాధ యావత్పూజావసానకం
తావత్వం ప్రీతి భావేన లింగేస్మిన్ సన్నిధిం కురు.

లఘు పూజ

మంత్రం.
త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం
ఉర్వారుకమివ బంధనాన్ మృత్యోర్ముక్షీయమామృతాత్

ఇతి స్థాపన ముద్రాం దర్శయిత్వా
అరచేతిని శివలింగము మీద ఉంచి సాక్షాత్తు పరమేశ్వరుని ఆవాహనం చేస్తున్నట్లు భావిస్తూ ఈక్రింది మంత్రమును చెప్పవలెను.

మంత్రం.
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్

1. ఆవాహితోభవ, స్థాపితోభవ, సుప్రసన్నోభవ, వరదోభవ, స్థిరాసనం కురు, ప్రసీద ప్రసీద ప్రసీద. శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఆవాహనం కల్పయామి నమః అని చెప్పి అక్షతలు శివలింగము పైన వేయవలెను.
2. ఓం సద్యోజాతం ప్రపద్యామి, తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్ ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఆసనం కల్పయామి నమః. అని చెప్పి పుష్పము శివలింగము ముందు ఉంచవలెను.
3. ఓం సద్యోజాతాయవై నమోనమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్ ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః పాద్యం కల్పయామి నమః అని చెప్పి శివుని పాదములు కడుగుతున్నట్లు భావిస్తూ, ఒక ఉద్ధరిణతో నీరు శివలింగము పైన వేయవలెను.
4. ఓం భవే భవే నాతిభవే భవస్వమాం తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్ ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః అర్ఘ్యం కల్పయామి నమః అని చెప్పి శివుని హస్తములు కడుగుతున్నట్లు భావిస్తూ, ఒక ఉద్ధరిణతో నీరు శివలింగము పైన వేయవలెను.
5. ఓం భవోద్భవాయనమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్ ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఆచమనం కల్పయామి నమః అని చెప్పి శివునికి ఆచమనము సమర్పిస్తున్నట్లు భావిస్తూ, ఒక ఉద్ధరిణతో నీరు శివలింగమునకు చూపించి, ప్రసాదము క్రింద, పై పెదవికి తాకకుండా స్వీకరించవలెను.
6. ఓం వామదేవాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్ ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః స్నానం కల్పయామి నమః అని చెప్పి,

క్రింది మంత్రమును చెబుతూ శివునికి శుద్ధ జలముతో అభిషేకము చేయవలెను.
మంత్రం ఓం నమశ్శంభవే చ మయో భవేచ నమశ్శంకరాయ చ మయస్కరాయ చ నమశ్శివాయ చ శివతరాయ చ,

## అథ పంచామృత స్నానం

ఇక్కడ పంచామృతములతో, దిగువ ఇచ్చిన పంచామృత మంత్రములతో శివలింగానికి అభిషేకం చేయవలెను.

లఘు పూజ

## పంచామృత మంత్రములు

- **నీరు**

ఓం ఆపోహిష్టా మయోభువస్తాన ఊర్జే దధాతన
మహేరణాయ చక్షసే యోవశ్శివ తమోరసః తస్య భాజయతే హనః
ఉశతీరివ మాతరః తస్మా అరంగ మామవో
యస్యక్షయాయ జిన్వథ ఆపోజన యథాచనః
శుద్ధోదక స్నానం స్నాపయామి
అని పఠిస్తూ నీటితో అభిషేకం చేయాలి.

- **పాలు**

ఓం అప్యాయ స్వసమేతుతే విశ్వతః సోమ వృష్ణియం భవా వాజస్య సంగధే, క్షీరేణ స్నాపయామి అని పాలతో అభిషేకం చేయాలి.

- **పెరుగు**

ఓం దధిక్రావణ్ణో అకారిషం జిష్ణో రస్వస్య వాజినః
సురభినో ముఖాకరత్ ప్రణ ఆయూగ్ం షి తారిషత్ దధ్నా స్నాపయామి
అని పెరుగుతో అభిషేకం చేయాలి.

- **నెయ్యి**

ఓం శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవః సవితా
త్పునా త్వ ఛ్చిద్రేణ పవిత్రేణ వసో, సూర్యస్య రశ్మిభిః
ఆజ్యేన స్నాపయామి
అని నేతితో అభిషేకం చేయాలి.

- **తేనె**

ఓం మధువాతా ఋతాయతే మధుక్షరంతి సింధవః
మాధ్వీర్న సంత్వౌషధీః
మధు నక్తముతో షసి మధుమత్పార్థి వగం ప్రజః
మధుద్యౌరస్తునః పితా
మధుమాన్నో వనస్పతిర్ మధుమాగ్ం అస్తు సూర్యః
మాధ్వీర్గావో భవంతునః
మధు మధు మధు మధునా స్నాపయామి
అని తేనెతో అభిషేకం చేయాలి.

- **పంచదార కలిపిన నీరు**

ఓం స్వాదుపవస్వ దివ్యాయ జన్మనే
స్వాదురింద్రాయ సుహవేతు నామ్నే
స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే
బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః
శర్కరోదక స్నానం స్నాపయామి.
అని చక్కెర నీటితో అభిషేకం చేయాలి.

- **ఫల రసములు**

ఓం యాః ఫలినీ ర్యా అఫలా అపుష్పా యాశ్చ పుష్పిణీః
బృహస్పతి ప్రసూతా స్తానో ముంచస్త్వగ్ం హసః
ఫలోదకేన స్నాపయామి
అని ఫల రసాలతో అభిషేకం చేయాలి.

- **నీరు**

ఓం ఆపోహిష్టా మయోభువస్తాన ఊర్జే దధాతన
మహేరణాయ చక్షసే యోవశ్శివ తమోరసః తస్య భాజయతే హనః
ఉశతీరివ మాతరః తస్మా అరంగ మామవో
యస్యక్షయాయ జిన్వథ ఆపోజన యథాచనః
శుద్ధోదక స్నానం స్నాపయామి
అని పరిస్తూ నీటితో మరొక మారు అభిషేకం చేయాలి.

తరువాత, సర్పసూక్తం మరియు రుద్ర నమక చమకములు చదువుతూ శివలింగానికి చెఱకు రసముతో అభిషేకము చేయవలెను.(రుద్ర నమకం, చమకం తెలిసిన ఎడల చదువుకొన వలయును. లేనిచో ఈ లింక్ నందలి ఆడియో వింటూ అభిషేకము చేయవలెను.)

## సర్ప సూక్తము

నమో అస్తు సర్పేభ్యో ఏకేచ పృథివీమను |
ఏ అంతరిక్షే యే దివి తేభ్యః సర్పేభ్యో నమః ॥ 1 ॥

యేఽదో రోచనే దివో యేవా సూర్యస్య రశ్మిషు |
యేషామప్సు సదః కృతం తేభ్యః సర్పేభ్యో నమః ॥ 2 ॥

యా ఇషవో యాతుధానానాం యేవా వనస్పతీగ్ం రను |
యే వాsవటేషు శేరతే తేభ్యః సర్వేభ్యో నమః ॥ 3 ॥

ఇదగ్ం సర్వేభ్యో హవిరస్తు జుష్టమ్ |
ఆశ్రేషా యేషామను యంతి చేతః ।
యే అంతరిక్షం పృధివీం క్షియంతి |
తే నస్సర్పాసో హవమాగమిష్ఠాః |
యే రోచనే సూర్యస్యాపి సర్పాః |
యేదివం దేవీమను సంచరంతి |
యేషామాశ్రేషాం అనుయంతి కామమ్ |
తేభ్యస్సర్వేభ్యో మధుమజ్జుహోమి ॥ 4 ॥

నిష్పృష్వైరసమాయుతైః |
కాలైర్హరిత్వమాపన్నైః |
ఇంద్రాయాహి సహస్రయుక్ |
అగ్నిర్విభ్రాష్టివసనః |
వాయుశ్వేతసికద్రుకః |
సంవత్సరోవిషూవర్ణైః|
నిత్యా స్తే అనుచరాస్తవ |
సుబ్రహ్మణ్యోగ్ం సుబ్రహ్మణ్యోగ్ం సుబ్రహ్మణ్యోగ్ం ॥ 5 ॥

ఓం శాంతి: శాంతి: శాంతిః

7 ఓం జ్యేష్ఠాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః వస్త్రం కల్పయామి నమః
అని చెప్పి, శివునికి వస్త్రములు లేదా పుష్పాక్షతలు సమర్పించవలెను.

8 ఓం శ్రేష్ఠాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్.
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఉపవీతం కల్పయామి నమః అని చెప్పి, శివునికి యజ్ఞోపవీతం లేదా అక్షతలు సమర్పించవలెను

9 ఓం రుద్రాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఆభరణం కల్పయామి నమః
అని చెప్పి, శివునికి ఆభరణములు లేదా అక్షతలు సమర్పించవలెను.

10 ఓం కాలాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః గంధం కల్పయామి నమః

అని చెప్పి, శివలింగానికి గంధము సమర్పించవలెను.

11 ఓం కలవికరణాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః అక్షతాన్ కల్పయామి నమః
అని చెప్పి, శివలింగానికి అక్షతలు సమర్పించవలెను.

12 ఓం బలవికరణాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః పుష్పం, కల్పయామి నమః
అని చెప్పి, శివలింగమునకు పుష్పము సమర్పించవలెను. తరువాత పుష్పములతో పూజించవలెను.

పుష్పైః పూజయామి

1. ఓం నిధనపతయే నమః
2. ఓం నిధన పతాంతికాయ నమః
3. ఓం ఊర్ధ్వాయ నమః
4. ఓం ఊర్ధ్వ లింగాయ నమః
5. ఓం హిరణ్యాయ నమః
6. ఓం హిరణ్య లింగాయ నమః
7. ఓం సువర్ణాయ నమః
8. ఓం సువర్ణ లింగాయ నమః
9. ఓం దివ్యాయ నమః
10. ఓం దివ్య లింగాయ నమః
11. ఓం భవాయ నమః
12. ఓం భవ లింగాయ నమః
13. ఓం శర్వాయ నమః
14. ఓం శర్వ లింగాయ నమః
15. ఓం శివాయ నమః
16. ఓం శివలింగాయ నమః
17. ఓం జ్వలాయ నమః
18. ఓం జ్వల లింగాయ నమః
19. ఓం ఆత్మాయ నమః
20. ఓం ఆత్మ లింగాయ నమః
21. ఓం పరమాయ నమః
22. ఓం పరమ లింగాయ నమః

## చిత్ శక్తి అష్టోత్తర శతనామావళి

1. ఓం భూరూప సకలాధారాయ  నమః
2. ఓం బీజ ఓషధి అన్న రూపాయ  నమః
3. ఓం జరాయుజ అండజ ఉద్భుజ శ్వేదజాతి రూపాయ  నమః
4. ఓం క్షేత్ర రూపాయ  నమః
5. ఓం తీర్థ రూపాయ  నమః
6. ఓం జలరూప అఖిలావ్యాయ  నమః
7. ఓం తేజః పుంజ స్వరూపాయ  నమః
8. ఓం జగత్ప్రకాశాయ  నమః
9. ఓం అజ్ఞానతమో హృద్భాను రూపాయ  నమః
10. ఓం వాయు రూపాయ  నమః
11. ఓం అఖిల వ్యాప్తాయ  నమః
12. ఓం ఉత్పత్త్యాది విధాయాయ  నమః
13. ఓం నభో రూపాయ  నమః
14. ఓం ఇందు సూర్యాది జ్యోతిర్భూత అవకాశాయ  నమః
15. ఓం ఘ్రాణ రూపాయ  నమః
16. ఓం గంధ రూపాయ  నమః
17. ఓం గంధ గ్రష్ణ కారణాయ  నమః
18. ఓం రసనాయ  నమః
19. ఓం రస రూపాయ  నమః
20. ఓం రక గ్రహణ కారణాయ  నమః
21. ఓం చక్షు రూపాయ  నమః
22. ఓం రూప రూపాయ  నమః
23. ఓం రూపగ్రహణ కారణాయ  నమః
24. ఓం త్వగ్రూపాయ  నమఃఓం
25. స్పర్శ రూపాయ  నమః
26. ఓం స్పర్శగ్రహణ కారణాయ  నమః
27. ఓం శ్రోత్ర రూపాయ  నమః
28. ఓం శబ్ద రూపాయ  నమః
29. ఓం శబ్ద గ్రహణ కారణాయ  నమః
30. ఓం వాగింద్రియ స్వరూపాయ  నమః
31. ఓం వాచావృత్తి ప్రదాయ  నమః
32. ఓం పాణీంద్రియ స్వరూపాయ  నమః
33. ఓం క్రియా వృత్తి ప్రదాయ  నమః
34. ఓం పాదేంద్రియ స్వరూపాయ నమః

## లఘు పూజ

35. ఓం గతి వృత్తి ప్రదాయ నమః
36. ఓం పాయ్విన్ద్రియ స్వరూపాయ నమః
37. ఓం విసర్గాద్యైక కారణాయ నమః
38. ఓం రహస్యేంద్రియ రూపాయ నమః
39. ఓం విషయానందాయ నమః
40. ఓం మనో రూపాయ నమః
41. ఓం సంకల్ప వికల్పాది స్వరూపాయ నమః
42. ఓం సర్వోపలబ్ధ హేతవే నమః
43. ఓం బుద్ధి నిశ్చయ రూపాయ నమః
44. ఓం అహంకార స్వరూపాయ నమః
45. ఓం అహం కర్తవ్య వృత్తిదాయ నమః
46. ఓం చేతనా చిత్త రూపాయ నమః
47. ఓం సర్వ చైతన్య దాయకాయ నమః
48. ఓం గుణవైషమ్య రూపాఢ్య మహా తత్వాభిమానాయ నమః
49. ఓం గుణ సామాన్య అవ్యక్త మాయామూల ప్రకృతి సంజ్ఞాయ నమః
50. ఓం సంచీకృత మహాభూత సూక్ష్మ భూత రూపాయ నమః
51. ఓం విద్యా విద్యాత్మికాయ నమః
52. ఓం మాయాబంధమోచన కారణాయ నమః
53. ఓం ఈశ్వరేచ్ఛా రాగ రూపాయ నమః
54. ఓం ప్రకృతి క్షోభ కారకాయ నమః
55. ఓం కాలశక్తి రూపాయ నమః
56. ఓం కాల రూపాయ నమః
57. ఓం నియంత్యాది నియామకాయ నమః
58. ఓం ధూమాది పంచవ్యోమ రూపాయ నమః
59. ఓం యంత్ర మంత్ర కళాత్మకాయ నమః
60. ఓం బ్రహ్మ రూపాయ నమః
61. ఓం విష్ణు రూపాయ నమః
62. ఓం రుద్ర రూపాయ నమః
63. ఓం మహేశ్వరాయ నమః
64. ఓం సదాశివ రూపాయ నమః
65. ఓం సర్వజీవమయాయ నమః
66. ఓం శివాయ నమః
67. ఓం శ్రీ వాణీ లక్ష్మీ ఉమా రూపాయ నమః
68. ఓం సదాఖ్యాయ నమః
69. ఓం చిత్ర కళాత్మకాయ నమః
70. ఓం ప్రాజ్ఞతైజస విశ్వాఖ్య విరాట్సూత్రేశ్వరాయ నమః

71. ఓం స్థూల దేహ స్వరూపాయ  నమః
72. ఓం సూక్ష్మ దేహ స్వరూపాయ  నమః
73. ఓం వాచ్య వాచక రూపాయ  నమః
74. ఓం జ్ఞానజ్ఞేయ స్వరూపాయ  నమః
75. ఓం కార్య కారణ రూపాయ  నమః
76. ఓం తత్త్వాది దేవతాయ  నమః
77. ఓం దశనాధ స్వరూపాయ  నమః
78. ఓం నాడీ రూపాఢ్య కుండలాయ  నమః
79. ఓం అకారాది క్షకారాంత వైఖరీ వాక్స్వరూపాయ  నమః
80. ఓం వేద వేదాంగ స్వరూపాయ  నమః
81. ఓం సూత్ర శాస్త్రాది రూపాయ  నమః
82. ఓం పురాణ రూపాయ  నమః
83. ఓం సద్ధర్మ శాస్త్ర రూపాయ  నమః
84. ఓం పరాత్పరాయ  నమః
85. ఓం ఆయుర్వేద స్వరూపాయ  నమః
86. ఓం ధనుర్వేద స్వరూపాయ  నమః
87. ఓం గాంధర్వ విద్యా స్వరూపాయ  నమః
88. ఓం అర్ధ శాస్త్రార్ధ రూపాయ  నమః
89. ఓం చతుష్షష్టి కళా రూపాయ  నమః
90. ఓం నిగమాగమ స్వరూపాయ  నమః
91. ఓం కావ్య ఇతిహాస రూపాయ  నమః
92. ఓం గానవిద్యా స్వరూపాయ  నమః
93. ఓం పద వాక్య స్వరూపాయ  నమః
94. ఓం సర్వ భాషా స్వరూపాయ  నమః
95. ఓం పద వాక్య స్ఫుట రూపాయ  నమః
96. ఓం జ్ఞాన జ్ఞేయ క్రియాత్మకాయ  నమః
97. ఓం సర్వ తంత్రమయాయ  నమః
98. ఓం సర్వ యంత్రమయాయ  నమః
99. ఓం వేదమాత్రే  నమః
100. ఓం లలితాయై  నమః
101. ఓం మహావ్యాహృతి రూపాయ  నమః
102. ఓం అవ్యాకృత పద అనాద్యచింత్య శక్త్యాయ  నమః
103. ఓం తమోమయాయ  నమః
104. ఓం పరస్మై జ్యోతిషాయ  నమః
105. ఓం పరబ్రహ్మ సాక్షాత్కార స్వరూపాయ  నమః
106. ఓం పరబ్రహ్మ మయాయ  నమః

107. ఓం సత్యాసత్యజ్ఞా వసుధాత్మికాయ నమః
108. ఓం ఉమాపార్థివేశ్వరాయ నమః

నానావిధ పరిమళ పత్ర పుష్పాక్షతాన్ సమర్పయామి.

13. ఓం బలాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః ధూపం కల్పయామి నమః
అని చెప్పి, శివునికి ధూపం సమర్పించవలెను.

14. ఓం బలప్రమథనాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః దీపం కల్పయామి నమః
అని చెప్పి, మానసా దేవి స్తోత్రమును పఠిస్తూ,శివలింగానికి దీపము చూపించవలెను.

## శ్రీ మానసా దేవీ స్తోత్రం

మహేంద్ర ఉవాచ
దేవి త్వాం స్తోతుమిచ్ఛామి సాధ్వీనాం ప్రవరాం వరామ్ |
పరాత్పరాం చ పరమాం న హి స్తోతుం క్షమోఽధునా || ౧ ||

స్తోత్రాణాం లక్షణం వేదే స్వభావాఖ్యానతః పరమ్ |
న క్షమః ప్రకృతిం వక్తుం గుణానాం తవసువ్రతే || ౨ ||

శుద్ధసత్త్వస్వరూపాత్వం కోపహింసావివర్జితా |
న చ శప్తో మునిస్తేన త్యక్తయా చ త్వయా యతః || 3 ||

త్వం మయా పూజితా సాధ్వీ జననీ చ యథాఽదితిః |
దయారూపా చ భగినీ క్షమారూపా యథా ప్రసూః || ౪ ||

త్వయా మే రక్షితాః ప్రాణా పుత్రదారాః సురేశ్వరి |
అహం కరోమి త్వాం పూజ్యాం మమ ప్రీతిశ్చ వర్ధతే || ౫ ||

నిత్యం యద్యపి పూజ్యా త్వం భవేఽత్ర జగదంబికే |
తథాఽపి తవ పూజాం వై వర్ధయామి పునః పునః || ౬ ||

యే త్వామాషాఢ సంక్రాంత్యాం పూజయిష్యంతి భక్తితః |
పంచమ్యాం మనసాఖ్యాయాం మాసాంతేవా దినే దినే || ౭ ||

పుత్రపౌత్రాదయస్తేషాం వర్ధంతే చ ధనాని చ |
యశస్వినః కీర్తిమంతో విద్యావంతో గుణాన్వితాః || ౮ ||

యే త్వాం న పూజయిష్యంతి నిందంత్యజ్ఞానతో జనాః |
లక్ష్మీహీనా భవిష్యంతి తేషాం నాగభయం సదా || ౯ ||

స్తోత్రం

త్వం స్వర్గలక్ష్మీః స్వర్గే చ వైకుంఠే కమలా కలా |
నారాయణాంశో భగవాన్ జరత్కారుర్మునీశ్వరః || ౧౦ ||

తపసా తేజసా త్వాం చ మనసా సస్ృజే పితా |
అస్మాకం రక్షణాయైవ తేనత్వం మనసాభిధా || ౧౧ ||

మనసా దేవితుం శక్తా చాత్మనా సిద్ధయోగినీ |
తేన త్వం మనసాదేవీ పూజితా వందితా భవే || ౧౨ ||

యాం భక్త్యా మానసా దేవాః పూజయంత్యనిశం భృశమ్ |
తేన త్వాం మనసాదేవీం ప్రవదంతి పురావిదః || ౧3 ||

సత్త్వరూపా చ దేవీ త్వం శశ్వత్సత్త్వనిషేవయా |
యో హి యద్భావయేన్నిత్యం శతం ప్రాప్నోతి తత్సమమ్ || ౧౪ ||

ఇతి శ్రీ బ్రహ్మవైవర్తేమహాపురాణే ద్వితీయేప్రకృతిఖండే మనసోపాఖ్యానే మహేంద్ర కృత శ్రీ మానసా దేవీ స్తోత్రం సంపూర్ణం ||

15. ఓం సర్వభూత దమనాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్.
అని చెప్పి, క్రింది విధముగా శివునికి ఆవునెయ్యి నైవేద్యము సమర్పించవలెను.

ఆవు నెయ్యితోబాటు ఒక పళ్లెములో పళ్లు / పక్వాన్నములు (అప్పుడే వండిన పదార్థములు) నైవేద్యముగా ఉంచి, ఆ పళ్లెము చుట్టూ ప్రదక్షిణంగా (ఎడమ వైపు నుండి కుడివైపుకు) నీరు చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.

ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్
ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం.

తరువాత, అమృతమస్తు అని చెబుతూ, నైవేద్యంపైన ఒక చుక్క నీటిని చల్లవలెను.
తరువాత నైవేద్యం చుట్టూ నీటిని చల్లుతూ క్రింది మంత్రమును చెప్పవలెను
అమృతో పస్తరణమసి, సత్యంత వర్తేన పరిషించామి (పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)
అమృతో పస్తరణమసి, ఋతంతాత్వర్తేన పరిషించామి (రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః నైవేద్యం కల్పయామి నమః అని చెప్పి, తరువాత క్రింది మంత్రములను చదువుతూ, ఆరు సార్లు స్వామి వారికి నైవేద్యమును సమర్పించవలెను.

ఓం ప్రాణాయ స్వాహా
ఓం అపానాయ స్వాహా
ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా
ఓం సమానాయ స్వాహా
ఓం బ్రహ్మణే స్వాహా

ఇలా నైవేద్యం సమర్పించిన తరువాత, స్వామి వారికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ, ఒక ఉద్ధరిణతో నీటిని తీసుకుని,
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి అని చెబుతూ, ఉద్ధరిణ లోని నీటిని స్వామి వారికి చూపించి , ఆ జలమును మీరు స్వీకరించవలెను.

- తరువాత, పళ్లెం చుట్టూ అప్రదక్షిణంగా (కుడి వైపు నుండి ఎడమ వైపుకు) నీటిని చల్లుతూ, అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి అని చెప్పవలెను.
- స్వామి వారి చేతులు కడుగుతున్నట్లు భావిస్తూ, హస్తౌ ప్రక్షాళయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని స్వామి వారికి చూపించి, పళ్లెములో విడువవలెను.
- స్వామి వారి కాళ్లు కడుగుతున్నట్లు భావిస్తూ, పాదౌ ప్రక్షాళయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని స్వామి వారికి చూపించి, పళ్లెములో విడువవలెను.
- స్వామి వారికి త్రాగటానికి నీరు ఇస్తున్నట్లుగా భావిస్తూ, ఆచమనీయం సమర్పయామి అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని స్వామి వారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

16. ఓం మనోన్మనాయ నమః తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః తాంబూలం కల్పయామి నమః
అని చెప్పి, శివునికి తాంబూలము లేదా అక్షతలు సమర్పించవలెను.

17. నీరాజనం
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్.
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఆనంద కర్పూర నీరాజనం కల్పయామి నమః

అని చెప్పి, శివునికి నీరాజనము సమర్పించవలెను.
ఇక్కడ శివుని మీద కీర్తనలు పాడవచ్చును.

నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం కల్పయామి నమః
అని చెప్పి, ఒక ఉద్ధరిణతో నీరు శివలింగానికి చూపించి, పళ్లెములో విడువవలెను.

18. మంత్రపుష్పం
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్.
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః సువర్ణ దివ్య మంత్ర పుష్పం కల్పయామి నమః
అని చెప్పి, శివునికి పుష్పాక్షతలు సమర్పించవలెను.

19. ఆత్మ ప్రదక్షిణ నమస్కారం
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్.
ఓం శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఆత్మ ప్రదక్షిణ నమస్కారం కల్పయామి నమః
అని చెప్పి, శివలింగానికి ప్రదక్షిణము చేయవలెను.

20. తర్పణం
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్. ఓం శ్రీ భవానీ శంకర స్వామి ప్రీత్యర్థం, పూజాంగ తర్పణం కరిష్యే.
అని చెప్పి, క్రింది మంత్రములు చెబుతూ, శివునికి దేవ తర్పణములు విడువవలెను.

1. భవం దేవం తర్పయామి
2. శర్వం దేవం తర్పయామి
3. ఈశానం దేవం తర్పయామి
4. పశుపతిం దేవం తర్పయామి
5. రుద్రం దేవం తర్పయామి
6. ఉగ్రం దేవం తర్పయామి
7. భీమం దేవం తర్పయామి
8. మహాంతం దేవం తర్పయామి

ఇతి తర్పణం కుర్యాత్.

21. పునః పూజా
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్. ఓం శ్రీ భవానీ శంకర స్వామి ప్రీత్యర్థం, పునః పూజాం కల్పయామి నమః
ఛత్రమాచ్ఛాదయామి
చామరం వీజయామి

నృత్యం దర్శయామి
గీతం శ్రావయామి
వాద్యం ఘోషయామి
ఆందోళికానారోహయామి
అశ్వానారోహయామి
గజానారోహయామి
సమస్త రాజోపచార, దేవోపచార, శక్త్యోపచార, భక్త్యోపచార, సర్వోపచార పూజాన్ కల్పయామి నమః


22. పూజా సమర్పణం
యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు,
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతం
మంత్రహీనం, క్రియాహీనం భక్తి హీనం పరమేశ్వర,
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే.
అనేన ధ్యానావహనాది షోడశోపచార పూజా ఫలం సర్వం శ్రీ భవానీ శంకర స్వామి దేవతా అర్పణమస్తు.

23. తీర్థ స్వీకరణం
అకాల మృత్యు హరణం, సర్వ వ్యాది నివారణం, సమస్త పాప క్షయకరం శ్రీ భవానీ శంకర స్వామి పాదోదకం పావనం శుభం

.

అని చెప్పి కుడి చేతిలోనికి తీర్థమును తీసుకుని, ఒక చుక్క తీర్థమును గురుస్థానములో సమర్పించి, తరువాత తీర్థమును స్వీకరించవలెను.

# శ్రీవిద్య తరగతుల వివరాలు




## ఏప్రిల్ మరియు మే నెల తరగతులు

### మాడ్యూల్ 1 & 2

ఇంగ్లీష్: 12th, 13th & 14th మే, 5 pm - 9 pm.
తెలుగు: 19th, 20th & 21st మే, 5 pm - 9 pm.

### మాడ్యూల్ 3 & 4

ఇంగ్లీష్: 22nd & 23rd ఏప్రిల్, 5 pm - 9 pm.
తెలుగు: 22nd & 23rd ఏప్రిల్, 7 am - 10 am.

### మాడ్యూల్ 5 & 6

ఇంగ్లీష్: 29th & 30th ఏప్రిల్, 5 pm - 9 pm.
తెలుగు: 29th & 30th ఏప్రిల్, 7 am - 10 am.

# గురూజీ యునైటెడ్ కింగ్‌డమ్ పర్యటన వివరాలు

శ్రీ గురు కరుణామయ ఏప్రిల్ 5 నుండి మే 9 వరకు యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉంటారు. గురూజీని కలవడానికి ఆసక్తి ఉన్న సాధకులు **వసుధా కోర్వాల్** +44 7740 014415 లేదా గురూజీని +91 88618 58899 కి వాట్సాప్ చేయవచ్చు.

# శ్రీ శంకరాచార్య జయంతి, ఏప్రిల్ 25

వైశాఖ శుద్ధ పంచమి నాడు శ్రీ శంకరాచార్య జయంతి. ఈ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి, ఏప్రిల్ 24 ఉదయం 8.42 నిముషములకు ప్రారంభమై, 25 వ తారీఖు ఉదయం 9.42 కు ముగుస్తుంది.

ఇక్కడ రెండు పద్ధతులు ఉన్నాయి.
1. తిథి సమయం 75 శాతం ఉన్న తేదీన ఆ తిథికి సంబంధించిన శుభకార్యములు జరుపుకోవడం.
2. సూర్యోదయ సమయానికి ఏ తిథి ఉంటుందో, ఆ తిథినే ఆ రోజుకు పరిగణించి, అదే రోజున ఆ తిథికి సంబంధించిన శుభకార్యములు జరుపుకోవడం.

మనం ఎక్కువగా సూర్యోదయం సమయానికి ఉన్న తిథి ప్రకారమే శుభకార్యములు జరుపుకుంటాము. కనుక, శంకరజయంతి ఏప్రిల్ 25వ తారిఖున అని పరిగణించవలెను.





శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

వసంత ఋతువు **చైత్ర మాసము**

# MARCH-APRIL

**పండుగలు**

మార్చి
- 22 తెలుగు సంవత్సరాది, వసంత నవరాత్రారంభం, శ్రీ లలితా పరమేశ్వరీ నవరాత్రారంభం
- 29 గురు మౌఢ్య ప్రారంభం లలితా అన్నపూర్ణా పూజ
- 30 శ్రీరామ నవమి
- 31 రేవతి కార్తె

ఏప్రిల్
- 1 సర్వ ఏకాదశి
- 3 మహావీర జయంతి
- 5 మదన పూర్ణిమ
- 7 గుడ్ ఫ్రైడే
- 9 సంకట హర చతుర్థి
- 14 అశ్విని కార్తె
- 18 శ్రీ వరాహ జయంతి మాస శివరాత్రి

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>భాను (ఆది)<br>రాహు సా.4.30 ల 6.00<br>సా.దు. 4.25 ల 5.13 | | **26** ౪<br>పంచమి రా.7.3<br>కృత్తిక సా.4.31<br>అమృ ప.2.3 ల 3.41<br>వర్జ్యము లేదు | **2** ౧౧<br>ద్వాదశి తె.5.57<br>మఘ పూర్తి<br>అమృ తె.4.13ల 5.57<br>సా.వ. 5.46 ల 7.30 | **9** ౧౮<br>తదియ ప.9.18<br>విశాఖ ప.1.52<br>అమృ ఉ.6.41 వరకు<br>పునరమృ రా.3.10ల 4.44<br>సా.వ. 5.46 ల 7.20 | **16** ౨౫<br>ఏకాదశి సా.5.8<br>శతభిషం రా.3.16<br>అమృ రా.8.33 ల 10.3<br>ప.వ.11.35 ల 1.5 |
| **MON**<br>ఇందు (సోమ)<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 | | **27** ౫<br>షష్ఠి రా.7.33<br>రోహిణి సా.5.34<br>అమృ ప.2.15 ల 3.55<br>ప.వ. 9.14 ల 10.54<br>రా.వ.11.29 ల 1.10 | ○ **3** ౧౨<br>త్రయోదశి పూర్తి<br>మఘ ఉ.6.49<br>అమృ రా.2.18 ల 4.5<br>ప.వ.3.40ల 5.27 | **10** ౧౯<br>చవితి ఉ.8.10<br>అనూరాధ ప.1.21<br>అమృ రా.3.59 ల 5.31<br>రా.వ.6.44 ల 8.17 | **17** ౨౬<br>ద్వాదశి ప.2.53<br>పూర్వాభాద్ర రా.1.50<br>అమృ రా.6.19 ల 7.49<br>ప.వ.9.17 ల 10.47 |
| **TUE**<br>భౌమ(మంగళ)<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | | **28** ౬<br>సప్తమి రా.8.22<br>మృగశిర రా.6.57<br>అమృ ప.9.38 ల 11.19<br>తె.వ.4.7ల 5.52 | **4** ౧౩<br>త్రయోదశి ఉ.7.43<br>పుబ్బ ప.9.25<br>అమృ రా.3.30 ల 5.14<br>సా.వ. 5.10ల 6.53 | **11** ౨౦<br>పంచమి ఉ.6.40<br>షష్ఠి తె.4.55<br>జ్యేష్ఠ ప.12.28<br>అమృ తె.5.12 ల<br>రా.వ.8.4 ల 9.35 | **18** ౨౭<br>త్రయోదశి ప.12.52<br>ఉత్తరాభాద్ర రా.12.43<br>అమృ రా.8.8 ల 9.40<br>ప.వ.10.59ల 12.30 |
| **WED**<br>సౌమ్య(బుధ)<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | **22** ౩౦<br>శ్రీశోభకృతునామసం॥చైత్ర శు. పాడ్యమి రా.9.49<br>ఉత్తరాభాద్ర సా.4.54<br>అమృ ప.12.19ల 1.50<br>రా.వ. 4.31ల 6.4 | **29** ౭<br>అష్టమి రా.10.4<br>ఆర్ద్ర రా.9.9<br>అమృ ప.10.14ల 11.59<br>వర్జ్యము లేదు | **5** ౧౪<br>చతుర్దశి ప.9.0<br>ఉత్తర ప.11.15<br>అమృతం లేదు<br>రా.వ.8.5 ల 9.46 | **12** ౨౧<br>సప్తమి రా.2.45 మూల ప.11.16<br>అమృ ఉ.6.43 వరకు<br>పునరమృ తె.5.19 ల<br>ఉ.వ. 9.46 ల 11.16<br>రా.వ.8.17 ల 9.48 | **19** ౨౮<br>చతుర్దశి ప.11.8<br>రేవతి రా.11.52<br>అమృ రా.9.32 ల 11.5<br>ప.వ.12.17 ల 1.49 |
| **THU**<br>బృహస్పతి(గురు)<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>పు.దు. 2.48 ల 3.36 | **23** చై ౧<br>విదియ రా.8.25<br>రేవతి సా.4.8<br>అమృ ప.1.49 ల 3.22<br>వర్జ్యము లేదు | **30** ౮<br>నవమి రా.11.53<br>పునర్వసు రా.11.30<br>అమృ రా.8.52 ల 10.37<br>ప.వ. 10.19ల 12.5 | ○ **6** ౧౫<br>పూర్ణిమ ప.9.41<br>హస్త ప.12.29<br>అమృ ఉ.6.11 ల 7.52<br>రా.వ. 8.50 ల 10.30 | **13** ౨౨<br>అష్టమి రా.12.25<br>పూర్వాషాఢ ప.9.49<br>అమృ ఉ.6.50 వరకు<br>పునమృ రా.2.15ల 3.45<br>సా.వ. 5.17ల 6.47 | ● **20** ౨౯<br>అమావాస్య ప.9.43<br>అశ్విని రా.11.26<br>అమృ సా.4.22 ల 5.57<br>రా.వ.7.31ల 9.6 |
| **FRI**<br>భృగు (శుక్ర)<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | **24** ౨<br>తదియ రా.7.30<br>అశ్విని సా.3.48<br>అమృ ఉ.8.41 ల 10.16<br>ప.వ.11.51 ల 1.25<br>రా.వ.1.26 ల 3.2 | **31** ౯<br>దశమి రా.1.32<br>పుష్యమి రా.1.42<br>అమృ రా.6.43 ల 8.27<br>ఉ.వ. 8.14 ల 9.58 | **7** ౧౬<br>బ.పాడ్యమి ప.10.11<br>చిత్ర ప.1.33<br>అమృ ఉ.6.52 ల 8.32<br>పునరమృ తె.5.0 ల<br>రా.వ.7.14 ల 8.52 | **14** ౨౩<br>నవమి ప.9.58<br>ఉత్తరాషాఢ ఉ.8.14<br>అమృ రా.8.53 ల 10.22<br>ప.వ.11.57 ల 1.26 | |
| **SAT**<br>స్థిర (శని)<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **25** ౩<br>చవితి రా.7.00<br>భరణి సా.3.54<br>అమృ ప.11.5ల 12.41<br>రా.వ.4.12 ల 5.50 | చైత్ర శుక్ల **1** ౧౦<br>ఏకాదశి తె.4.3<br>ఆశ్రేష తె.4.42<br>అమృ రా.2.55 ల 4.42<br>సా.వ. 4.6 ల 5.54 | **8** ౧౭<br>విదియ ప.9.59<br>స్వాతి ప.1.56<br>అమృ ఉ.6.37వరకు<br>పునరమృ తె.5.5 ల<br>రా.వ.7.31 ల 9.6 | **15** ౨౪<br>దశమి రా.7.31 శ్రవణం ఉ.6.34<br>ధనిష్ఠ రా.4.52<br>అమృ రా.7.12 ల 8.41<br>ప.వ.10.17 ల 11.46 | |





శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

వసంత ఋతువు **వైశాఖ మాసము**

# APRIL-MAY

**పండుగలు**

ఏప్రిల్

21 వైశాఖ స్నానారంభం
22 భూదేవి శాంతి పూజ
శ్రీ గంగానదీ
పుష్కరములు ప్రారంభం
రంజాన్
సింహాచల క్షేత్ర
చందనోత్సవం
23 అక్షయ తృతీయ
మాతంగీ జయంతి
25 శంకర జయంతి
గురుమౌఢ్య త్యాగం
28 భరణికార్తె ఉ.9.11
భగళాముఖి జయంతి

మే

1 సర్వ ఏకాదశీ
అన్నవరం సత్యదేవ
కళ్యాణం
4 శ్రీనృశింహ జయంతి
5 బుద్ధ జయంతి
డొల్లు కర్తరీ (చిన్న కర్తరీ)
ప్రవేశం ఉ.6.23
9 సంకటహార చతుర్థీ
11 కృత్తికకార్తె
నిజకర్తరీ ప్రవేశం
12 కాళీ అష్టమి
14 హనుమజ్జయంతి
15 వరూధినీ ఏకాదశీ
భద్రకాళీ జయంతి
18 మాస శివరాత్రి
19 సర్వ అమ

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN** భాను (ఆది)<br>రాహు సా.4.30 ల 6.00<br>సా.దు. 4.25 ల 5.13 | | **23** ౨<br>తదియ ఉ.8.14<br>రోహిణి రా.12.52<br>అమృ రా.9.33 ల 11.13<br>సా.వ. 4.33 ల 6.13 | **30** ౯<br>దశమి సా.6.56<br>మఘ ప.2.18<br>అమృ ప.11.38 ల 1.24<br>రా.వ.11.4 ల 12.49 | **7** ౧౬<br>విదియ రా.8.59<br>అనూరాధ రా.9.14<br>అమృ ప.11.2 ల 12.36<br>రా.వ. 2.38 ల 4.11 | **14** ౨౩<br>నవమి ఉ.5.49,దశమి తె.3.28<br>శతభిషం ప.11.27<br>అమృ రా.2.29 ల 3.59<br>సా.వ. 5.27 ల 6.58 |
| **MON** ఇందు (సోమ)<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 | | **24** ౩<br>చవితి ఉ.8.42<br>మృగశిర రా.2.21<br>అమృ సా.5.1ల 6.43<br>ఉ.వ.6.49 ల 8.31 | వైశాఖ శుక్ల **1** ౧౦<br>ఏకాదశీ రా.8.39<br>పుబ్బ సా.4.38<br>అమృ ప.9.36 ల 11.21<br>రా.వ.12.25 ల 2.9 | **8** ౧౭<br>తదియ రా.7.27<br>జ్యేష్ఠ రా.8.27<br>అమృ ప.11.55 ల 1.28<br>తె.వ. 4.3 ల 5.35 | **15** ౨౪<br>ఏకాదశీ రా.1.26<br>పూర్వాభాద్ర ప.10.0<br>అమృ రా.4.15 ల 5.46<br>రా.వ. 7.7 ల 8.38 |
| **TUE** భౌమ(మంగళ)<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | | **25** ౪<br>పంచమి ప.9.42<br>ఆర్ద్ర తె.4.14<br>అమృ సా.5.27 ల 7.10<br>ప.వ.11.24ల 1.8 | **2** ౧౧<br>ద్వాదశీ రా.9.57<br>ఉత్తర రా.6.36<br>అమృ ప.10.48ల 12.32<br>రా.వ.3.31 ల 5.13 | **9** ౧౮<br>చవితి సా.5.33<br>మూల రా.7.18<br>అమృ ప.1.12 ల 2.43<br>సా.వ.5.46 ల 7.17<br>తె.వ.4.21 ల 5.51 | **16** ౨౫<br>ద్వాదశీ రా.11.38<br>ఉత్తరాభాద్ర ఉ.8.49<br>అమృ తె.5.34 ల<br>రా.వ. 8.21ల 9.53 |
| **WED** సౌమ్య(బుధ)<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | | **26** ౫<br>షష్ఠి ప.11.8<br>పునర్వసు పూర్తి<br>అమృ రా.3.58 ల 5.44<br>సా.వ. 5.25 ల 7.10 | **3** ౧౨<br>త్రయోదశీ రా.10.45<br>హస్త రా.8.5<br>అమృ ప.1.43 ల 3.25<br>తె.వ.4.26ల 6.6 | **10** ౧౯<br>పంచమి ప.3.25<br>పూర్వాషాఢ సా.5.55<br>అమృ ప.1.24 ల 2.54<br>రా.వ.1.23 ల 2.53 | **17** ౨౬<br>త్రయోదశీ రా.10.13<br>రేవతి ఉ.7.53<br>అమృ ఉ.7.7 వరకు<br>పునరమృ రా.12.19ల 1.53<br>రా.వ.3.27ల 5.00 |
| **THU** బృహస్పతి(గురు)<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>పు.దు. 2.48 ల 3.36 | | **27** ౬<br>సప్తమి ప.12.56<br>పునర్వసు ఉ.6.36<br>అమృ రా.2.3 ల 3.49<br>ప.వ. 3.26 ల 5.12 | **4** ౧౩<br>చతుర్దశీ రా.11.6 చిత్ర రా.9.9<br>అమృ ప.2.27 ల 4.7<br>ఉ.వ. 6.6 వరకు<br>రా.వ. 2.51 ల 4.29 | **11** ౨౦<br>షష్ఠి ప.1.7<br>ఉత్తరాషాఢ సా.4.22<br>అమృ ప.10.22ల 11.52<br>పునరమృ తె.5.1 ల<br>రా.వ.8.5ల 9.34 | **18** ౨౭<br>చతుర్దశీ రా 9.11<br>అశ్విని ఉ.7.22<br>అమృ రా.2.28 ల 4.4<br>సా.వ.4.55 ల 6.30 |
| **FRI** భృగు (శుక్ర)<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | **21** ౩౦<br>వైశాఖశుక్ల పాడ్యమి ఉ.8.45<br>భరణి రా.11.25<br>అమృ రా.6.36 ల 8.12<br>ప.వ. 9.1ల 10.37 | **28** ౭<br>అష్టమి ప.2.56<br>పుష్యమి ప.9.8<br>అమృతం లేదు<br>రా.వ.11.20 ల 1.6 | ○ **5** ౧౪<br>m పూర్ణిమ రా.10.49<br>స్వాతి రా.9.36<br>అమృ ప.12.38ల 2.16<br>రా.వ.3.13 ల 4.19 | **12** ౨౧<br>సప్తమి ప.10.41<br>శ్రవణం ప.2.43<br>అమృ ఉ.6.31 వరకు<br>పునరమృ రా.3.20 ల4.49<br>రా.వ.6.25 ల 7.54 | ● 1 **19** ౨౮<br>అమావాస్య రా.8.40<br>భరణి ఉ.7.14<br>అమృ తె.5.10ల<br>రా.వ.7.25 ల 9.3 |
| **SAT** స్థిర (శని)<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **22** వై౧<br>విదియ ఉ.8.14<br>కృత్తిక రా.11.56<br>అమృ రా.9.29ల 11.7<br>ప.వ.11.40ల 1.18 | **29** ౮<br>నవమి సా.4.59<br>ఆశ్రేష ప.11.45<br>అమృ ఉ.9.59 ల 11.45<br>రా.వ.1.01 ల 2.47 | **6** ౧౫<br>బ.పాడ్యమి రా.10.10<br>విశాఖ రా.9.41<br>అమృ ప.12.51 ల 2.27<br>రా.వ.1.36 ల 3.10 | **13** ౨౨<br>అష్టమి ఉ.8.9<br>ధనిష్ఠ ప.12.58<br>అమృ తె.4.42 ల 6.12<br>రా.వ.7.42 ల 9.12 |  |

# గురూజీతో నా అనుభవాలు

నంద దీప గారూ



శ్రీ మాత్రే నమః

నా పేరు నందదీప. నేను గురు కరుణామయ మార్గదర్శకత్వంలో సుమారు 12 నెలల క్రితం శ్రీవిద్యా సాధన ప్రారంభించాను. అప్పటి నుండి ఇది ఆనందకరమైన ప్రయాణం. నేను శ్రీవిద్యను అభ్యసించే కుటుంబ నేపథ్యం నుండి వచ్చాను. నా బంధువు ఒకరు దానిని అభ్యసిస్తున్నారు మరియు శ్రీ యంత్రాన్ని కూడా కలిగి ఉన్నారు. ఒకసారి, నేను మైసూర్‌లో ఆమెను సందర్శించినప్పుడు, నేను తల్లి లలితా పరమేశ్వరి గురించి తెలుసుకొని ఆమె ఫోటోను చూశాను.

నా చిన్నప్పటి నుండి, నేను దేవి పూజలో నిమగ్నమై ఉన్నాను. శ్రీవిద్య గురించి తెలియకుండానే లలితా సహస్రనామం, శ్రీ సూక్తం, దుర్గా సప్తశతి మొదలైన అమ్మవారి వివిధ శ్లోకాలను పఠించాను. ఆనాటి నుండి శ్రీవిద్య గురించి తెలుసుకోవాలనే కుతూహలం కలిగి అమ్మను చూపించే గురువు కోసం వెతకడం మొదలుపెట్టాను. యూట్యూబ్‌లో వెతికితే గురు కరుణామయ గారి వీడియో కనిపించింది. గురువు గారి ఇతర వీడియోలను కూడా నేను చూడటం ప్రారంభించాను.నేను దీక్ష తీసుకోవలసిన గురువు ఆయనే అని నేను గ్రహించాను.

నేను బెంగుళూరులోని శ్రీవిద్యా లెర్నింగ్ సెంటర్‌కి కాల్ చేసి, ప్రారంభ మాడ్యూల్స్ కోసం డిసెంబర్ 2021లో నమోదు చేసుకున్నాను. గురు కరుణామయ యొక్క శ్రీవిద్యా తరగతులలో, సమాజంలోని వివిధ వర్గాల నుండి, కులం, మతం లేదా మతాల విభజనకు అతీతంగా శిష్యులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా, భారతీయులు కాని అనేక మంది శిష్యులు కాని వారు కూడాఉన్నారు.


శిక్షణా తరగతులలో ఉపాసనా వివరణతో పాటు, ఆచరించవలసిన ఆచారాల వివరాలు కూడా తెలియజేయబడతాయి. ఆచారాలను గురించి ఆసక్తికరంగాను, అందరికీ అర్థం అయ్యే విధంగానూ గురువు గారు వివరించడం ఈ శిక్షణా తరగతులలోని విశేషం.

నా వ్యక్తిగత అనుభవాలకు సంబంధించి, 2021లో, శ్రీవిద్యా ప్రయాణంలో నన్ను ముందుకు తీసుకెళ్లమని అమ్మను ప్రార్థించాను. అమ్మ దయతో, నా అభ్యాసానికి మరియు సాధనకు ఎటువంటి ఆటంకాలు లేవు. మొదట, నేను గణపతి, బాల మరియు వాగ్దేవతలలో దీక్ష పొందాను.

తరువాత ఉన్నత స్థాయి మాడ్యూల్స్‌కు మారాను. కాలం గడిచేకొద్దీ, నేను మరింత ప్రశాంతంగా ఉండటం అలవాటు చేసుకున్నాను. నేను ఏ పని చేసినా, నాకు మార్గనిర్దేశం చేయడానికి నేను దానిని జగన్మాతకు వదిలివేసాను.నా జీవితంలో సవాలుగా భావించిన అనేక పరిస్థితులు సజావుగా సాగడాన్ని నేను గమనించగలిగాను. నేను చేసేది ఏదైనా, తుది ఫలితం గురించి చింతించటం తగ్గిపోయి,మొత్తం ప్రక్రియను ఆస్వాదించడం ప్రారంభం అయింది.

గురు మంత్రం ఉపాసించడం అద్భుతమైన అనుభవం. గురు కరుణామయ గారి రూపంలో, అమ్మ నాకు సరైన మార్గాన్ని చూపించిందని నేను అనుకుంటున్నాను. శ్రీవిద్యను అభ్యసించడం వల్ల ఒత్తిడి మరియు ఆందోళన తగ్గడం వంటి ఇతర ప్రయోజనాలు ఉన్నాయి, వీటిని నేను ప్రాణాయామ అభ్యాసం ద్వారా సులభంగా గమనించగలిగాను.

మంచి విద్యనందిస్తున్న గురు కరుణామయ గారు కంచిలో పీఠం స్థాపిస్తున్నారని తెలిసి సంతోషించాను. నేను కూడా నా వంతు సహాయాన్ని ఈ సత్కార్యంలో అందిస్తున్నాను.
శ్రీమాత్రేనమః



# హనుమాన్, వారాహి వంటి దేవతా విగ్రహాలు లేదా ఫోటోలు ఇంట్లో ఉంటే కీడు జరుగుతుందా?

గురూజీ సమాధానం:

ఈ మధ్య కొంత విపరీతమైన ప్రచారాలు వినపడుతున్నాయి. “ఇంట్లో ఆంజనేయ స్వామిని పూజిస్తే, వాళ్ళింట్లో అబ్బాయికి పెళ్లి కాదు. అయ్యప్ప స్వామిని పూజిస్తే, ఇంట్లో అందరు బ్రహ్మచారులుగా ఉండిపోతారు. వారాహి దేవత పటం ఇంట్లో పెట్టుకుంటే, ఆవిడ ఉగ్ర దేవత కాబట్టి ఇంట్లో అందరి ప్రశాంతత పోతుంది.”

ఇటువంటి ప్రచారాలు విని, చాలా మంది, వాళ్ళింట్లో ఉన్న ఫోటోలు కూడా తీసేసి, గుళ్ళల్లో ఇచ్చేసి వస్తున్నారు. లేదా చెట్ల క్రింద పడేస్తున్నారు.

మన జీవితంలో జరిగే సంఘటనలన్నీ కూడా కర్మ సిద్ధాంతాన్ని అనుసరించి, పూర్వ జన్మలో ఏమి చేసుకున్నామో, ఈ జన్మలో బుద్ధిని ఉపయోగించి ఏమి చేస్తున్నామో, ఆ కర్మ ఫలితాలే మనం అనుభవిస్తున్నాము.

దీంట్లో భగవంతుడు అన్న సృష్టికర్తకు, ఆ మూలానికి ఏ మాత్రం సంబంధం లేదు. ఇది ఒక ఆట. ఈ ఆటలో సర్వస్వ శరణాగతి పొందినవాడు, బుద్ధిని ఉపయోగించడం మానేసిన వాడే జయిస్తాడు. ఈ విజయం శాశ్వతమవుతుంది.

భగవంతుడు ఎప్పుడూ మంచే చేస్తాడు.
కానీ ఈ అనుభవం మన కర్మను బట్టి ఉంటుంది.

“కారుణ్య విగ్రహా! కరుణారస సాగరా! శ్రీమాతా!” అని పూజిస్తాము కదా!

ఆ శ్రీమాతయే ఆంజనేయ స్వామి.
ఆ శ్రీమాతయే వారాహి
ఆ శ్రీమాతయే సుబ్రహ్మణ్యస్వామి.

అర్థం చేసుకోలేక, పరమార్థం తెలియక నానా అగచాట్లు పడుతున్నాము. ఆ శ్రీమాత ఎవరు? మనకు ఏది కావాలో, ఎప్పుడు కావాలో, ఎంత కావాలో, ఎలా కావాలో మనము అడగకుండా ఇచ్చే తల్లి శ్రీమాత. అందుచేత, "ఒక హనుమంతులవారి విగ్రహం పెట్టుకుంటే, ఆయన బ్రహ్మచారి కాబట్టి, పెళ్లి అవ్వదు" అని చెప్పటంలో అర్థం లేదు.

అదే నిజమైతే, రాములవారి విగ్రహం పెట్టుకుంటే, అడవులకు వెళ్ళిపోవాలి కదా! వారాహి విగ్రహం పెట్టుకుంటే, ఆవిడ ఉగ్రరూపం కాబట్టి, ఆవిడ ఏదో చేసేస్తుందని, గుళ్లో ఇచ్చేస్తారు. మరి మన ఇళ్లల్లో భార్యా భర్తలు ఉగ్ర రూపాలు చాలాసార్లు ధరిస్తూ ఉంటారు. పిల్లలు కూడా ధరిస్తూ ఉంటారు. వాళ్ళని మరి గుళ్లో కూర్చోపెడతారా? అది కనబడనటువంటి భ్రమ, ఇది కనబడే సత్యం. కనబడే సత్యాన్ని మనము ఓర్చుకుంటున్నాము.

ఎందుకు? మన వాళ్ళు అన్న మోహం. మన ఇంట్లో ఒక సంఘటన జరగగానే, ఆ సంఘటనను, ఇంటిలో ఉన్న దేవతా విగ్రహాలకు ఆపాదించి మాట్లాడటం మానవుని బలహీనత.

"అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా!" అంటే అర్థం, ఏదైనా బయట జరిగితే, దానికి కారణం మనలోనే ఉన్నది. "బహిర్ముఖ సుదుర్లభా" బయట వెతికితే దొరకదు. లోపలే ఉంది.

ఒక వ్యక్తి చనిపోవడానికి పది రోజులముందు శ్రీచక్రం ఆ ఇంటికి వచ్చి ఉంటే, శ్రీచక్రం వచ్చినందువల్లనే ఆయన మరణం సంభవించినదని ఎవరో చెబుతారు. దానితో, ఈ శ్రీచక్రాన్ని ఎలా వదుల్చుకోవాలా...అని తెగ ఆలోచించి, ఏ చెట్టు కిందో, గుళ్ళోనో వదిలేస్తారు. వివరాలలోకి వెళితే ఆ చనిపోయిన వ్యక్తి 75 సంవత్సరాల ముదుసలి వ్యక్తి. అనేక రకాల అనారోగ్యాలతో బాధలు పడి, చివరకు మరణించాడు.

దీనిని తీసుకువచ్చి, "శ్రీచక్రం తీసకువచ్చారు కనుక ఇంట్లో వ్యక్తి మరణించాడు" అని చెప్పటం ఎంతవరకు సబబు ?

వీరి ఆలోచనే నిజం అనుకుంటే, ఆ శ్రీ చక్రం పెట్టిన గుడికి , గుడి వారికి నష్టం జరిగినా ఫరవాలేదా? అంత స్వార్థం, అంత అనుమానం ఉండబట్టే మనకి ఇన్ని కష్టాలు వస్తాయి. సత్యం ఏమిటంటే, మన జీవితంలో జరిగే ఏ విషయమైనా కూడా, మన కర్మ ఫలితాన్నిబట్టే జరుగుతుంది. కానీ ఒక దైవారాధన వల్ల ఆ కర్మ ఫలితాన్ని అనుభవించే మనో ధైర్యం ఏర్పడుతుంది.

ఏ దేవత ఏ సమయంలో మనచేత పూజింపబడాలో అదికూడా కర్మ విశేషమే. దానివల్ల సంఘటనలని ఎదుర్కొనే శక్తి వస్తుంది కాని, సంఘటనలని మార్చడం మాత్రం జరగదు. ఆ సంఘటన జరగడానికి కారణం కూడా భగవంతుడే. శక్తి మాత్రమే ముఖ్యం. ఇలాంటి ఆలోచన మనలో లేకపోవడం వలన, ఇటువంటి అనుమానాల వల్ల భగవంతునికి దూరం అవుతున్నాం.

సమస్య ఎదురైతే, దానిని ధాటిగా ఎదుర్కొనే శక్తిని మనం సమకూర్చుకోవాలి కానీ, ఇలా ఆంజనేయ స్వామిని పెట్టుకుంటే పెళ్లి అవ్వదు,లేదా ఏదో నష్టం జరుగుతుంది..ఇలా ప్రచారం చేయకూడదు, వినకూడదు. ఇది మూర్ఖత్వంతో నిండిన వాదన అనే చెప్పాలి.

భగవంతుడు అనేక రూపాలలో అనుగ్రహించడానికి వచ్చినటువంటి ఆ జగన్మాత తప్పితే మరొకటి కాదు. ఈ పరమార్థం బోధపడిననాడు, మన కర్మలని విగ్రహాలమీద, బయట మనుషుల మీద, పరిసరాల మీద ఆపాదించకుండా, తెలివిగా ఆనందంగా జీవితం గడుపుతాం.

సూక్తి

**ఈ ప్రపంచంలో నీవు చూసేది నీ యొక్క ప్రతిబింబమే!**

~ శ్రీ గురు కరుణామయ


guruvaani

Srividya Learning Centre
#69, 6th Cross Street,
Girinagar Phase I, Bengaluru,
KA 560085, India.

srimeru999@gmail.com
+91 8088256632
www.srimeru.org